నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 29-10-2021 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 68 పేజీలు:4 వెల: రూ.1/-

లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన లైన్‌మెన్

సిద్దిపేట, అక్టోబర్ 28:: ట్రాన్స్‌ఫార్మర్ కోసం రూ.10వేలు లంచం తీసుకుంటూ లంచం లైన్‌మెన్ ఏసీబీకి చిక్కాడు. ఈ సంఘటన జిల్లాలోని కొమురవెల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..మండలంలోని గౌరాయపల్లిలో హైదరాబాద్‌కు చెందిన వీరేందర్ అనే వ్యక్తి వ్యవసాయ భూమి కోసుగోలు చేశాడు. గత ఫిబ్రవరిలో ట్రాన్స్‌ఫార్మర్ కోసం డీడీ తీసి ఏఈని సంప్రదించాడు. ఏఈ లైన్‌మెన్ నాగరాజును పిలిచి సదరు వ్యక్తికి ట్రాన్స్‌ఫార్మర్ కనెక్షన్ ఇవ్వాలని సూచించాడు.

అయినప్పటికి లైన్‌మెన్ నాగరాజు వీరేందర్ వ్యవసాయ భూమికి కనెక్షన్ విషయంలో నిర్లక్ష్యం వహించడంతో పాటు రూ.15వేలు లంచం డిమాండ్ చేశాడు. చివరకు రూ.10వేలకు బేరం కుదిరింది. లంచం ఇవ్వడానికి ఇష్టంలేని వీరేందర్ ఏసీబీ అధికారులను సంప్రదించాడు.వారి సూచనల మేరకు..గురువారం కొమురవెల్లి మండల కేంద్రంలో ఓహోటల్ వద్ద వీరేందర్ నుంచి లైన్‌మెన్ నాగరాజు రూ.10 వేలు లంచం తీసుకుంటుండగా మెదక్ రేంజ్ ఏసీబీ డీఎస్పీ ఆనంద్ ఆధ్వర్యంలో ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు వెంకటరాజాగౌడ్, రమేశ్, తదితరులు ఉన్నారు.

ఉన్నత విద్యలో బహుముఖ విధానాలు అవసరం: వెంకయ్యనాయుడు

పనజీ, అక్టోబర్ 28: అత్యుత్తమ పరిశోధన ఫలితాలు సాధించేందుకు ఉన్నతవిద్యలో బహుముఖ వ్యూహాలతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉన్నదని ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. ఇందుకోసం విద్యార్థులు కొన్ని విషయాలను నిర్బంధంగా నేర్చుకునేలా ఒత్తిడి చేయడం కంటే, నచ్చిన విషయాలను ఎంచుకుని వాటిలో మరింత ప్రగతి సాధించేందుకు ప్రోత్సహించే వాతావరణాన్ని కల్పించాల్సిన అవసరం ఉన్నదని సూచించారు. గోవా పనజీలో సంత్ సోహిరోబనాత్ ఆంబియే ప్రభుత్వ కళాశాల భవనం నూతన ప్రాంగణాన్ని గురువారం ఉపరాష్ట్రపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారతదేశాన్ని నిలబెట్టే దిశగా 'వాణిజ్యం' కీలకమైన అంశమని వెంకయ్యనాయుడు చెప్పారు. ఈ-కామర్స్ రంగంలో గణనీయమైన మార్పులు కనబడుతున్నాయని, ఈ దిశగా మరిన్ని మార్పులకు ఉన్నత విద్యాసంస్థలు ముందడుగేయాలని సూచించారు. ఐటీ రంగంలో పురోగతికి అత్యంత ఆధునిక సాంకేతిక పరికరాలు ఎంతముఖ్యమో, ప్రకృతి పరిరక్షణలో భాగంగా సీతాకోక చిలుకలతో కూడిన ఓ ఉద్యానవాన్ని ఏర్పాటుచేయడం కూడా అంతే ప్రాధాన్యతాంశమన్నారు.

కార్యక్రమం ప్రారంభంలో గోవాలోని సంప్రదాయ సంగీత కళాకారులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమం ఎంతో ఆకట్టుకున్నది. కళాకారులను ప్రత్యేకంగా స్టేజి మీదకు పిలిపించి వారిని వెంకయ్యనాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో గోవా గవర్నర్ పీఎస్ శ్రీధరన్ పిళ్లై, ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ సావంత్, కేంద్రమంత్రి శ్రీపాద్ నాయక్, గోవా ఉపముఖ్యమంత్రి బాబు అసగావ్‌కర్, గోవా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరిమళ్ రాయ్, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

యాదాద్రికి జేఎస్ఆర్ సన్ సిటీ అధినేత నారాయణ గౌడ్ రూ.50 లక్షల విరాళం

యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 28 : యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహాస్వామి ఆలయ విమాన గోపురం బంగారం తాపడం కోసం భక్తుల నుంచి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. నారసింహుడికి తమ వంతుగా అంటూ భక్తులు ఎవరికి తోచిన రీతిలో వారు నగదు, బంగారం స్వామి వారికి సమర్పిస్తున్నారు. తాజాగా జేఎస్ఆర్ సన్ సిటీ అధినేత జడపల్లి నారాయణ గౌడ్ రూ. 50 లక్షల చెక్కును ఈవో గీతకు గురువారం అందజేశారు.

ఈ నెల 29 నుంచి 31 వరకు రోమ్‌లో ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 28 ప్రధాని నరేంద్రమోదీ ఈ నెల 29 నుంచి 31వ తేదీ వరకు మూడు రోజులపాటు ఇటలీ రాజధాని రోమ్ నగరంలో ఉంటారని భారత విదేశాంగ శాఖ కార్యదర్శి హర్షవర్ధన్ శ్రింగ్లా తెలిపారు. జీ-20 సదస్సులో పాల్గొనేందుకు రావాలన్న ఇటలీ ప్రధాని మరియో డ్రాంఘీ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ అక్కడికి వెళ్తున్నారని చెప్పారు. ఇది ప్రధాని నరేంద్రమోదీ హాజరుకాబోతున్న 8వ జీ-20 సదస్సు అని వెల్లడించారు.

గత ఏడాది సౌదీ అరేబియా ఆతిథ్యంలో జరిగిన జీ-20 సదస్సును కరోనా మహమ్మారి కారణంగా వర్చువల్ పద్ధతిలో నిర్వహించారని హర్షవర్ధన్ శ్రింగ్లా తెలిపారు. ఇది మొత్తానికి 16వ జీ-20 సదస్సు అని, ప్రధాని మోదీ హాజరుకాబోతున్న 8వ సదస్సు అని చెప్పారు. జీ-20 సదస్సు అనంతరం ప్రధాని మోదీ వివిధ దేశాధినేతలతో సమావేశమవుతారని వెల్లడించారు. ఆ తర్వాత గ్లాస్గోలో జరిగే కాప్-26 సదస్సులో ప్రధాని పాల్గొంటారన్నారు.

2022 ఆసియాన్ దేశాలు-భారత్ ఐక్యత సంవత్సరం : మోదీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 28వచ్చే ఏడాదితో ఆసియాన్ దేశాల భాగస్వామ్యానికి 30 సంవత్సరాలవుతాయని, ఈ భాగస్వామ్యానికి గుర్తుగా 2022ను ఐక్యతా సంవత్సరంగా జరుపుకుందామని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ప్రధాని గురువారం 18వ ఆసియాన్- ఇండియా సమ్మిట్‌లో వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసియన్ దేశాలతో భారత్‌కు సుదీర్ఘ సంబంధాలున్నాయని చెప్పారు.ప్రపంచం ఇంకా కరోనాతో పోరాడు తుందని, మహమ్మారి కాలంలో భారత్ కూడా అనేక సవాళ్లను ఎదుర్కొందని పేర్కొన్నారు. కొవిడ్? ప్రభావం ఆసియాన్? దేశాలు-భారత్? మధ్య స్నేహానికి సవాల్‌గా మారిందన్నారు. ఈ సమయంలో పరస్పర సహకారంతోనే బంధం బలోపేతం చేయగలమన్నారు. ఆసియాన్ దేశాలతో స్నేహమే భారత్?కు ప్రధానం అని స్పష్టం చేశారు. 2022 నాటికి ఆసియన్ దేశాల భాగస్వామ్యానికి 30 సంవత్సరాలు, భారత్‌కు కూడా స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతాయన్నారు.

ఈ ముఖ్యమైన మైలురాయికి గుర్తుగా 'ఆసియాన్ ? భారత్ ఐక్యతా దినోత్సవాన్ని జరుపుకుందామన్న వోదీ.. ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. 18వ ఆసియాన్- భారత్ సమ్మిట్ కరోనా మహమ్మారి, అంతర్జాతీయ అభివృద్ధి, వ్యాపారాలు, ఇతర సమస్యలు, వ్యూహాత్మక భాగస్వామ్యంపై సమీక్షిస్తుంది. ఆరోగ్యం, వాణిజ్యం, కనెక్టివిటీ, విద్య సంస్కృతి సహా కీలక రంగాల్లో సాధించిన పురోగతిపై చర్చించనున్నది.

నేడు విదేశీయాత్రకు ప్రధాని

నేటి నుంచి ఐదు రోజుల పాటు ప్రధాని పలు దేశాల్లో పర్యటించనున్నారు. ఇటలీ, బ్రిటన్‌లో ఐదు రోజుల పర్యటన నిమిత్తం మంత్రి నరేంద్ర మోదీ గురువారం బయలుదేరనున్నారు. పర్యటనలో ఆయన జీ-20 సదస్సులో పాల్గొంటారు. అక్టోబరు 30 నుంచి ఇటలీలో రెండు రోజుల సదస్సు ప్రారంభమవుతుంది. ఆ తర్వాత యూకేలోని గ్లాస్గో పర్యటనకు వెళ్లనున్నారు.

లోయలో పడిన బస్సు.. 8 మంది దుర్మరణం

దోడా, అక్టోబర్ 28: జమ్ముకశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో ధాత్రి నుంచి దోడాకు వెళ్తున్న ఓ మినీబస్సు మార్గమధ్యలో అదుపుతప్పి లోయలోపడింది. ఈ ప్రమాదం లో ఎనిమిది మంది అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనపై స్థానికుల ద్వారా సమాచారం అందిన వెంటనే పోలీసులు, రెస్క్యూ సిబ్బంది అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను వెలికితీసి పోస్టుమార్టానికి పంపించారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

కాగా, ఘటనపై ప్రధాని నరేంద్రమోదీ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రధానమంత్రి నేషనల్ రిలీఫ్ ఫండ్ నుంచి ఒక్కో కుటుంబానికి రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. అదేవిధంగా ఈ ప్రమాదంలో గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున్న ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామని తెలిపారు. అదేవిధంగా జమ్ముకశ్మీర్ ప్రభుత్వం కూడా మృతులకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.1 లక్ష చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఈ మేరకు జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ కార్యాలయం ఒక ప్రకటన చేసింది.

కేదార్ నాథ్ ను నవంబరు 5న సందర్శించనున్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 28ప్రధాన మంత్రి కేదార్ నాథ్ ఆలయం లో ప్రార్థనల లో పాలుపంచుకొంటారు. అటు తరువాత ఆయన శ్రీ ఆది శంకరాచార్య సమాధి ని ప్రారంభించడమే గాక, శ్రీ ఆది శంకరాచార్య విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. 2013వ సంవత్సరం లో సంభవించిన వరదల లో ఆ సమాధి ధ్వంసం అయిన దరిమిలా దాని ని పునర్ నిర్మించడం జరిగింది. ఈ పునర్ నిర్మాణం సంబంధిత పనుల ను అన్నిటినీ ప్రధాన మంత్రి మార్గదర్శకత్వం లో చేపట్టడమైంది. ఈ పథకం యొక్క పురోగతి ని ప్రధాన మంత్రి ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వచ్చారు.

సరస్వతీ ఆస్తాపథ్ వెంబడి ప్రస్తుతం జరుగుతూ ఉన్న పనుల ను ప్రధాన మంత్రి పరిశీలించనున్నారు.

ఒక జన సభ ను ఉద్దేశించి కూడా ప్రధాన మంత్రి ప్రసంగిస్తారు. సరస్వతీ రిటైనింగ్ వాల్ ఆస్తాపథ్, ఇంకా ఘాట్ లు, మందాకినీ రిటైనింగ్ వాల్ ఆస్తాపథ్, తీర్థ పురోహిత గృహాల తో పాటు, మందాకినీ నది పైన గరుడ్ చట్టీ సేతువు లు సహా, నిర్మాణం పూర్తి అయినటువంటి కీలకమైన మౌలిక సదుపాయాల సంబంధి పథకాల ను ఆయన ప్రారంభిస్తారు. ఈ పథకాల ను 130 కోట్ల రూపాయల కు పైగా వ్యయం తో నిర్మాణం పూర్తి చేయడం జరిగింది. ఆయన 180 కోట్ల రూపాయల కు పైగా విలువైన అనేక పథకాల కు శంకుస్థాపన కూడా చేస్తారు. ఈ పథకాల లో సంఘం ఘాట్ ను సరిక్రొత్తగా నిర్మించడం, ప్రాథమిక చికిత్స మరియు తీర్థ యాత్రికుల కు ఉద్దేశించిన సదుపాయల కేంద్రం, పరిపాలన భవనం మరియు ఆసుపత్రి, రెండు వసతి గృహాలు, పోలీస్ స్టేషన్, కమాండ్ ఎండ్ కంట్రోల్ సెంటర్, మందాకిని ఆస్తాపథ్ క్యూ మేనేజ్ మెంట్ ఎండ్ రెయిన్ షెల్టర్ మరియు సరస్వతీ పౌర సౌకర్యాల భవనం వంటివి భాగం గా ఉన్నాయి.

తమ సైనికులకు అమెరికా శిక్షణ ఇస్తోందన్న తైవాన్.. చైనా ఆగ్రహం

న్యూఢిల్లీ, అక్టోబర్ 28తమ సైనికులకు అమెరికా శిక్షణ ఇస్తున్నట్లు తైవాన్ అధ్యక్షురాలు సాయ్ ఇంగ్-వెన్ తెలిపారు. తైవాన్‌లో అమెరికా దళాలు ఉన్న విషయాన్ని ఆమె ధ్రువీకరించారు. అమెరికా దళాలు కొద్ది సంఖ్యలో తైవాన్‌కు వచ్చి తమ ఆర్మీకి ట్రైనింగ్ ఇస్తున్నారని సీఎన్‌ఎన్ వార్తా చానల్‌తో అన్నారు. 'మా రక్షణ సామర్థ్యాన్ని పెంచుకునే లక్ష్యంలో భాగంగా యుఎస్‌తో మాకు విస్తృత సహకారం ఉంది' అని తెలిపారు.

కాగా, తైవాన్ అధ్యక్షురాలి ప్రకటనపై చైనా ఆగ్రహం వ్యక్తం చేసింది. తైవాన్ సైన్యానికి అమెరికా శిక్షణ ఇవ్వడాన్ని ఖండించింది. తైవాన్, అమెరికా మధ్య సైనిక సంబంధాలను చైనా వ్యతిరేకించింది. తైవాన్ తమ ప్రధాన భూభాగం నుంచి విడిపోయిన ఒక భాగమని పేర్కొంది.

తమ అంతర్గత అంశాల్లో అమెరికా జోక్యాన్ని చైనా మరోసారి వ్యతిరేకించింది. రెచ్చగొట్టే చర్యలు సమస్యను మరింతగా పెంచుతుందని హెచ్చరించింది. 'తైవాన్ స్వాతంత్ర్యం ముగిసిపోయింది. దానిని సమర్థించే వారికి ఎలాంటి ప్రయోజనం ఉండదు' అని చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి వాంగ్ వెన్బిన్ గురువారం మీడియాతో అన్నారు.

ఒక-చైనా సూత్రం చైనా-యుఎస్ సంబంధాలకు రాజకీయ పునాది అని వాంగ్ తెలిపారు. 'జాతీయ సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతను రక్షించుకోవడంలో చైనా ప్రజల దృఢ సంకల్పాన్ని అమెరికా తక్కువగా అంచనా వేయకూడదు' అని వ్యాఖ్యానించారు. తైవాన్‌తో సైనిక సంబంధాలను "సాసేజ్ కటింగ్" పద్ధతిలో పెంచుకోవడానికి అమెరికా ప్రయత్నిస్తోందని చైనా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రతినిధి టాన్ కెఫీ విమర్శించారు.

వక్ఫ్ ఆస్తుల రక్షణ, అభివృద్ధికి చర్యలు: వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు

హైదరాబాద్ , అక్టోబర్ 28: వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు మహమ్మద్ సలీమ్ నేతృత్వంలో ప్రారంభమైన సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో కొన్ని ముఖ్యమైన అంశాలపై పూర్తి స్థాయిలో చర్చ జరగని కారణంగా వచ్చే నెల 16వ తేదీకి ఈ మీటింగ్‌ను వాయిదా వేశారు. వక్ఫ్ బోర్డుకు సంబంధించిన ఆస్తుల పరిరక్షణ, అభివృద్ధి కోసం అనేక చర్యలు తీసుకుంటున్నట్లు మహమ్మద్ సలీమ్ తెలిపారు.

అలాగే అనారోగ్యంతో బాధలు పడుతున్న వారు, ఆర్థికంగా వెనుకబడిన వారికి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో బోర్డు మెంబర్లు జనాబ్ అక్బర్ నిజాముద్దీన్ హుస్సానీ, జాకిర్ హుస్సేన్ జావిద్, మిర్జా అన్వర్ బైగ్, టాగర్ ఇక్బాల్ ఐపీఎస్, నిసార్ హుస్సేన్ హైదర్ ఆఘాతోపాటు అడ్వొకేట్ వహీద్ అహ్మద్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ షవానవాజ్ ఖాసిం ఐపీఎస్ తదితరులు పాల్గొన్నారు.

జీఆర్ఎంబీకి తెలంగాణ ఈఎన్‌సీ లేఖ

హైదరాబాద్ , అక్టోబర్ 28:గోదావరి నదీ యాజమాన్య బోర్డు చైర్మన్‌కు తెలంగాణ ఈఎన్‌సీ మురళీధర్ గురువారం లేఖను రాశారు. గోదావరి డీఆర్‌పీలపై జీఆర్ఎంబీ తన పరిధికి మించి స్క్రూటినీ పేరుతో చేస్తున్న జాప్యాన్ని నిరసిస్తూ లేఖ రాసిన ఆయన.. డీపీఆర్‌లను సీడబ్ల్యూసీకి కంపాలని విజ్ఞప్తి చేశారు. విభజన చట్టం క్లాజ్ 85(8)(డి) లో పేర్కొన్న అధికారాలకు మించి అనేక అంశాలపై రీమార్కులు రాస్తూ కాలయాపన చేస్తున్నారన్నారు.

ఆ క్లాజ్ లో పేర్కొన్న అంశాలకు మాత్రమే పరిమితం కావాలని, మిగతా అంశాలని పరిశీలించడానికి కేంద్ర జలసంఘంలో అనేక డైరెక్టరేట్లు ఉన్నాయని పేర్కొన్నారు. గతంలో కేఆర్ఎంబీ.. ఆంధ్రప్రదేశ్ సమర్పించిన రాయలసీమ ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను తమకు వాటిని పరిశీలించే నైపుణ్యం లేదని పేర్కొంటూ డీపీఆర్‌లను సెంట్రల్ వాటర్ కమిషన్‌కు పంపిన విషయాన్ని ఈఎన్‌సీ గుర్తు చేశారు. తక్షణమే తెలంగాణ ప్రాజెక్టుల డీపీఆర్‌లను సీడబ్ల్యూసీకి పంపాలని జీఆర్ఎంబీని కోరారు.

పెండింగ్ లో సమస్యలు..పరిష్కరించాలని డిమాండ్..

వరంగల్, అక్టోబర్ 28: దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, వికలాంగులకు చెందిన విద్యార్థిని, విద్యార్థుల స్కాలర్షిప్ లు, ఫీజు రీయింబర్స్మెంట్స్ ను వెంటనే విడుదల చేయాలని డి బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పోలెపాక వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శ్రీపాల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు అప్లై చేసుకున్న ప్రతి విద్యార్థికి స్కాలర్ షిప్ లను మంజూరు చేస్తామని చెప్పారన్నారు. కానీ ఆ నగదును ఇతర పథకాల కోసం ఉపయోగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం స్కాలర్ షిప్ డబ్బులు ఇవ్వక పోవడంతో.. ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు ..విద్యార్థుల నుండి బలవంతంగా ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను పేద విద్యార్థులకు దూరం చేయడం కోసమే స్కాలర్ షిప్ లు , ఫీజు రియెంబర్మెంట్స్ ని విడుదల చేయడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ లు , ఫీజు రీయింబర్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రశాంత్, నేతాజీ, గణేష్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ కూచిపూడి నృత్య ప్రదర్శనలో.. కొత్తకోట ఆణిముత్యాలు..

న్యూఢిల్లీ, అక్టోబర్ 28భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 90వ జయంతి సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో ఉత్సవాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా ఉజ్వల సామాజిక సేవా సమితి ఆధ్వర్యంలో సలాం టు కలం నృత్యప్రదర్శనలో తెలంగాణ రాష్ట్ర వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణానికి చెందిన సాత్విక కూచిపూడి డాన్స్ అకాడమీ సుధారాణి విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అందరినీ ఆకట్టుకునే విధంగా కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించి పలువురి ప్రశంసలు పొంది అవార్డులు అందుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో సాత్విక కూచిపూడి డాన్స్ అకాడమీ సుధారాణి, నృత్యాన్ని ప్రదర్శించిన శ్రీజని , జ్ఞానవర్ధిని, శ్రీనిధి , భార్గవి కోవెలవల్లి లను ఘనంగా సన్మానించి అభినందించారు.

పరీక్షా కేంద్రం వద్ద అమ్మాయిలకు అవమానం.. మహిళా కమిషన్ సీరియస్

న్యూఢిల్లీ, అక్టోబర్ 28: రాజస్థాన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ పరీక్షలు రాసేందుకు వచ్చిన అమ్మాయిలకు బికనీర్లోని ఓ పరీక్షా కేంద్రం వద్ద అవమానం జరిగింది. నిండు చేతుల దుస్తులు వేసుకురావద్దన్న నిబంధన గురించి తెలియక ఫుల్ హ్యాండ్స్ టాప్స్‌తో వచ్చిన మహిళా అభ్యర్థలను ఆ పరీక్ష కేంద్రం నిర్వాహకులు అవమానపర్చారు. సెక్యూరిటీ సిబ్బందితో ఫుల్‌హ్యాండ్స్ దుస్తులు వేసుకొచ్చిన వారి స్లీవ్స్‌ను కట్ చేయించారు.

అయితే, కొందరు మహిళలకు లేడీ సిబ్బంది స్లీవ్స్ కట్ చేయగా.. మరికొందరు మహిళలకు పురుష సిబ్బంది స్లీవ్స్ కట్‌చేశారు.

మహిళా అభ్యర్థుల స్లీవ్స్‌ను పురుషులైన సెక్యూరిటీ సిబ్బందితో కట్ చేయించడం అమానుషమని జాతీయ మహిళా కమిషన్ ఆగ్రహం వ్యక్తంచేసింది. బాధ్యులపై రాజస్థాన్ ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ మేరకు జాతీయ మహిళా కమిషన్ చైర్ పర్సన్ రేఖాశర్మ రాజస్థాన్ చీఫ్ సెక్రెటరీకి లేఖ రాశారు. ఘటనను సుమోటోగా స్వీకరించినట్లు తెలిపారు.

షారుఖ్ కొడుకు ఆర్యన్ ఖాన్ కు బెయిల్

బొంబాయి, అక్టోబర్ 28:డ్రగ్స్ కేసులో అరెస్ట్ అయిన బాలీవుడ్ హీరో షారుఖ్ ఖాన్ కుమారుడు ఆర్యన్ ఖాన్ కు బాంబే హైకోర్టులో పెద్ద ఊరట లభించింది. డ్రగ్స్ కేసులో అరెస్టైన ఆర్యన్ ఖాన్ కు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. డ్రగ్స్ కేసులో భాగంగా అక్టోబర్ 3 నుంచి ఆర్యన్ ను పోలీసులు కస్టడీలో ఉన్నాడు.

కాగా,23 ఏళ్ల ఆర్యన్ ఖాన్ ప్రస్తుతం ముంబైలోని ఆర్థర్ రోడ్ జైల్లో వున్నాడు. తన కుమారుడికి బెయిల్ తెప్పించుకునేందుకు షారుఖ్ విశ్వప్రయత్నం చేశారు. కింది కోర్టు వరుసగా బెయిల్ పిటిషన్లను తిరస్కరిస్తుండటంతో వీరు హైకోర్టును ఆశ్రయించారు. బెయిల్ పిటిషన్ పై విచారణ సందర్భంగా ఆర్యన్ కు డ్రగ్స్ తీసుకునే అలవాటు ఉందని ఎన్సీబీ తరపు లాయర్లు వాదించారు. అయినప్పటికీ ఆర్యన్ కు బాంబే హైకోర్టు షరతులతో కూడిన బెయిలును మంజూరు చేసింది. దీంతో దాదాపు మూడు వారాల తర్వాత ఆయన విడుదల అవుతున్నాడు.

చరిత్రలో నేటినిజం

కం॥ పాపములను బాపుచెడి
బ్రాపకముగ బాణ్ణియమును వరియించుటచే
శ్రీపాద కృష్ణమూర్తికి
నాపురు పాత్రమగు దాసంగి నాపాలిను వసుధన్!!

(అక్టోబర్ 29 కవి శ్రీపాద కృష్ణమూర్తి జయంతి..)

-రాధశ్రీ

సెల్: 9494481210

బిందు ఆర్ట్స్ - హైదరాబాద్

ఆహ్వానం

కీ॥ శే॥ శ్రీ కోటంరాజు సత్యనారాయణశర్మ

శ్రీమతి అలివేలు మంగతాయారు

స్మారక సాహితీ పురస్కారాల సభ

31-10-2021 ఆదివారం సాయంత్రం 6గంటలకు... జూం అంతర్జాల వేదికపై

2020 సం॥ పురస్కార గ్రహీత: శ్రీ దేవరకొండ శేషగిరిరావు, కాకినాడ

2021 సం॥ పురస్కార గ్రహీత: డా॥ అయాచితం నటేశ్వరశర్మ, హైదరాబాద్

సభాధ్యక్షులు: డా. సి భవానీదేవి గారు
ప్రముఖ రచయిత్రి

ముఖ్య అతిథి: "ప్రసార ప్రవీణ" డా. వోలేటి పార్వతీశం గారు
పూర్వ కార్యనిర్వహణాధికారి, దూరదర్శన్

గౌరవ అతిథి: డా. సిహెచ్ సుశీలమ్మ గారు
ప్రముఖ రచయిత్రి

ఆత్మీయ అతిథి: శ్రీమతి ముప్పలనేని ఉదయలక్ష్మి గారు
కాలిఫోర్నియా, అమెరికా

సభా నిర్వహణ: శ్రీ 'సాధన' నరసింహాచార్య గారు
ప్రముఖ సాహితీవేత్త

చి॥ ప్రణవ్ రెబ్బాప్రగడ
బర్మింగ్‌హం, యుకె
పద్యపఠనం

ఇట్లు
డా. సి.ఎస్.ఆర్.మూర్తి
అధ్యక్షులు

విశ్వ మానవాళిని చుట్టేస్తున్న అంతర్జాల సమాచార వల

(29 అక్టోబర్ "అంతర్జాతీయ అంతర్జాల దినం" సందర్భంగా)

మానవ పరిణామ క్రమంలో పాతరాతియుగం నుంచి నేటి నవ్య నానో డిజిటల్ యుగం వరకు జరిగిన శాస్త్రసాంకేతిక డిజిటల్ విప్లవంతో మానవాళి జీవనశైలిలో సమూలంగా భారీ మార్పులు చోటు చేసుకోవడంతో ప్రపంచమే కుగ్రామమై పోయింది. ఈ-మెయిల్, యూట్యూబ్, వాట్స్ యాప్, ఫేస్‌బుక్, గూగుల్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, మెసెంజర్ లాంటి సామాజిక మాధ్యమాలు మన నిత్యజీవితంలో భాగం అయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా కంప్యూటర్ల వ్యవస్థను రిమోట్ కంట్రోల్ ద్వారా అనుసంధానం చేస్తూ సమాచారాన్ని ఒకరి నుండి మరొకరికి చేర్చడాన్ని అంతర్జాలంగా చెప్పుకుంటున్నాం. ఇంటర్నెట్ లేదా ఇంటర్‌కనెక్టెడ్ నెట్‌వర్క్ వాడకుండా గంట గడవడం అసాధ్యంగా తోస్తున్నది. అరచేతిలో వైకుంఠం చూపే స్మార్ట్ ఫోన్ మానవ శరీరంలో ఒక శాశ్వత అంగమై కూర్చుంది. నేటి 'వరల్డ్ వైడ్ వెబ్ (డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ)'ను 1989లో 'టిమ్ బెర్నర్స్ - లీ'లు కనుగొన్నారు. వరల్డ్ వైడ్ వెబ్ మరియు అంతర్జాల (ఇంటర్నెట్) ప్రక్రియల ఆవిష్కరణల తరువాత గత 30 సంవత్సరాలుగా గ్రామీణం నుండి మహానగరాల వరకు, పల్లె గల్లీ నిరక్షరాస్యుడి నుంచి పట్టణ పట్టభద్ర మేధావి వరకు సాంకేతిక విప్లవ ఫలాలు అందడం అమిత ఆనందాన్ని కలిగిస్తున్నది. 29 అక్టోబర్ 1969 రోజున ప్రప్రథమంగా కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో 'చార్లీ క్లైన్ మరియు లియొనార్డ్ క్లీన్‌రాఖ్'ల చోరవతో తొలి ప్రయత్నంగా 'యల్' అండ్ 'ఓ' అనే 'లాగిన్' పదాన్ని ఎలక్ట్రానిక్ ఇంటర్నెట్ మెసేజ్ ద్వారా విజయవంతంగా పంపించడం జరిగింది.

అంతర్జాల అద్భుత ఆవిష్కరణతో ప్రపంచవ్యాప్తంగా పలు ఆధునిక డిజిటల్ రంగ అనువర్తనాలు వ్యక్తి జీవితంలో పెను మార్పులకు దారి తీస్తున్నది. అంతర్జాల డిజిటల్ విప్లవ ప్రాధాన్యతను గమనించిన సాంకేతిక సమాజం 2005 నుండి ప్రతియేటా 29 అక్టోబర్ రోజున "అంతర్జాతీయ అంతర్జాల దినం (ఇంటర్నేషనల్ ఇంటర్నెట్ డే)" పాటించడం జరుగుతున్నది. ప్రారంభంలో ఇంటర్నెట్‌ను 'ఆర్పనెట్'గా పిలిచేవారు. ప్రస్తుత రూపం 'ఇంటర్నెట్'గా పిలువబడుతూ అసాధారణ విస్తరణతో 'ఇన్ఫర్‌మేషన్ సూపర్‌హైవే' స్థాయి రావడానికి అనేక మంది శాస్త్రజ్ఞులు, ప్రోగ్రామర్లు మరియు సాఫ్ట్ వేర్ ఇంజనీర్ల కృషి దాగి ఉందని గమనించాలి. ఇంటర్నెట్‌లో 'సర్ఫింగ్' అనే పదాన్ని 1992లో 'జీన్ ఆర్మర్ పోల్లీ (నెట్ మమ్ అని కూడా పిలుస్తారు)' ప్రవేశపట్టడం జరిగింది. గూగుల్ సహాయంతో ఒక ప్రశ్నకు కంప్యూటర్ 0.2 సెకన్‌లలో సమాధానం ఇస్తున్నది. అంతర్జాల సహాయంతో ఫేస్‌బుక్ సామాజిక మాధ్యమాన్ని 2004లో 'మార్క్ జుకెర్‌బర్గ్' కనిపెట్టడం జరిగింది. 1971లో 'రే టాంలిన్సన్' ప్రప్రథమ ఈ-మెయిల్ పంపడంతో ఆరంభమై, నేడు 3.6 బిలియన్ల ఈ-మెయిల్ అకౌంట్లతో రోజుకు 294 బిలియన్ల ఇంటర్నెట్ ఈ-మెయిల్స్ ప్రపంచవ్యాప్తంగా పంపించే స్థాయికి చేరింది. 1990లో మైక్రోసాఫ్ట్ విండోస్, 1994లో యాహూ, 1995లో ఇంటర్నెట్ ఎక్స్‌ప్లోరర్, 1998లో గూగుల్, 2006లో ట్విట్టర్‌లు లాంటి అనేక యాప్‌లు వాడుకలోకి వచ్చాయి. 23 ఏప్రిల్ 2005న తొలి 'యూ ట్యూబ్' వీడియోను సాంకేతిక నిపుణుడు 'సాన్ డీగో జూ' అప్‌లోడ్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నెట్ వాడడానికి 50 మిలియన్ హార్స్ పవర్ విద్యుత్తు అవసరం అవుతున్నది. ప్రస్తుతం గూగుల్‌ను 'కింగ్ ఆఫ్ ఆల్ ఇంటర్నెట్స్'గా పిలుస్తున్నారు. గూగుల్ పదానికి విస్తరణగా 'గ్లోబల్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఓరియంటెడ్ గ్రూప్ లాంగ్వేజ్ ఆఫ్ ఎర్త్'ను వాడుతున్నారు. స్మార్ట్ ఫోన్లు, ట్యాబులు, కంప్యూటర్లు, లాప్‌లాప్‌లు, కెమెరాలు, టీవీలు మరియు ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలు వైఫై సహాయంతో ఇంటర్నెట్ సౌకర్యాలను పొందడం వరంగా మారింది. నేడు విశ్వవ్యాప్తంగా ఒక బిలియన్ వెబ్‌సైట్లు వాడుకలో ఉన్నాయి. అంతర్జాల ఆధార కంపెనీలు మైక్రోసాఫ్ట్ 75 బిలియన్లు, ఆపిల్ 45 బిలియన్లు, ఫేస్‌బుక్ 44 బిలియన్లు, గూగుల్ 35 బిలియన్ల అమెరికన్ డాలర్ల బడా వ్యాపారం చేస్తున్నాయి.

అంతర్జాలంతో ఎలక్ట్రానిక్ మెయిల్స్, పరిశోధనలు, డౌన్‌లోడ్ ఫైల్స్, ఆన్‌లైన్ చర్చలు, గేమ్స్, ఈ-విద్య, స్నేహం, ప్రింట్ మీడియా, సామాజిక మాధ్యమాలు, విజ్ఞాన వినిమయం, చలన చిత్రాలు, ఫైల్ ట్రాన్స్ఫర్, వర్చువల్ సమావేశాలు, ఈ-లైబ్రరీ, కృత్రిమ మేధ, ఆర్థిక మరియు బ్యాంకింగ్ కార్యకలాపాలు మె?దలగు అనేక రంగాలలో విస్తృత ఉపయోగాలు ఉన్నాయి. మానవాళికి అంతర్జాలం గొప్ప వరంగా మారినప్పటికీ, మరో కోణంలో శాపంగా పరిణమించడం విచారకరం. పిల్లలకు కరోనా విధించిన ఆన్‌లైన్ ఈ-తరగతులతో ఉపయోగపడుతున్న స్మార్ట్ ఫోన్‌లు మరో వైపు అశ్లీల అభ్యంతరకర అంతర్జాల మాధ్యమాలు అరచేతిలో అందుబాటులోకి రావడం వారి భవిష్యత్తుకే ప్రమాదకరంగా మారుతోంది. స్మార్ట్ ఫోన్ వినియోగం దుర్వాసనంగా మారింది. నీలికాంతితో కంటి చూపు దెబ్బతినడం, సమయం వ్యర్థం చేయడం, నేర ప్రవృత్తికి బీజాలు పడడం, ఓపిక నశించడం, అనారోగ్య సమస్యలు, ఏకాగ్రత లోపించడం, సమాజానికి దూరంగా ఒంటరితనం కోరుకోవడం, దురలవాట్లను ప్రేరేపించడం, అశ్లీల సైట్లకు అలవాటు పడడం, పనిలో శ్రద్ధ తగ్గడం, స్థూలకాయ రుగ్మతలు, అనవసర వస్తువులు ఆన్‌లైన్‌లో కొనడం, నిద్రలేమి, సైబర్ నేరాలు మె?దలగు విష ప్రభావాలను సమాజం చవిచూడవలసి వస్తున్నది. అంతర్జాల నేరాలను కట్టడి చేయడానికి సైబర్ నేరాల అదుపుకు సంబంధించిన కొత్త చట్టాలు కూడా అందుబాటుకి రావడం చూస్తున్నాం. ఇంటర్నెట్‌ను సురక్షితంగా మానవాళి అభివృద్ధికి వాడుతూ, దుష్ప్రభావాలకు దూరంగా ఉంటూ, సుఖ సంపదలతో వసుదైక కుటుంబాన్ని నిర్మించుకుందాం. అంతర్జాలాన్ని ఆత్మసౌందర్య వికాసానికి వినియోగించుకుందాం. 'ఇంటర్నెట్ ఈజ్ ఫర్ బెట్టర్‌మెంట్' నినాదాన్ని ప్రచారం చేద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

జమ్ము, కశ్మీర్‌లో జరిగినరోడ్డు ప్రమాదంలో ప్రాణ నష్టం వాటిల్లడం పట్ల ప్రధాన మంత్రి సంతాపం

న్యూఢిల్లీ, అక్టోబర్ 28జమ్ము, కశ్మీర్ లోని డోడా లో ధాథ్ రీ కి దగ్గర లో జరిగిన ఒక రోడ్డు ప్రమాద ఘటన లో ప్రాణ నష్టం వాటిల్లినందుకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రగాఢ దు:ఖాన్ని వ్యక్తం చేశారు. బాధితుల కు ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధి (పిఎమ్ఎన్ఆర్ఎఫ్) నుంచి పరిహారాన్ని ఇప్పించడానికి కూడా శ్రీ నరేంద్ర మోదీ ఆమోదం తెలిపారు.

"జమ్ము, కశ్మీర్ లోని డోడా లో గల ధాథ్ రీ సమీపం లో జరిగిన రోడ్డు ప్రమాద ఘటన దుఃఖాన్ని కలిగించింది. ఈ విషాద ఘడియ లో, ఆప్తుల ను కోల్పోయిన కుటుంబాల కు నేను నా సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నాను.

గాయపడ్డ వారు అతి త్వరలోనే కోలుకోవాలి అని నేను ప్రార్థిస్తున్నాను: ప్రధాన మంత్రి

జమ్ము, కశ్మీర్ లో రోడ్డు ప్రమాదం కారణం గా ప్రాణాల ను కోల్పోయిన వ్యక్తుల దగ్గరి సంబంధికుల కు పిఎమ్ఎన్ఆర్ఎఫ్ నుంచి 2 లక్షల రూపాయల వంతుల పరిహారాన్ని ఇవ్వడం జరుగుతుంది. క్షతగాత్రుల కు 50,000 రూపాయాలు ఇవ్వడం జరుగుతుంది: ప్రధాన మంత్రి ఏనిజీతీవనిటతీజీఏనీటతి " అని పేర్కొన్నారు.

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ (హెచ్‌సీఎల్) ఫొటో ఎగ్జిబిషన్

న్యూఢిల్లీ, అక్టోబర్ 28"ఆజాదీ కా అమృత్ మహోత్సవ్" (ఏకేఏఎం) వేడుకల్లో భాగంగా హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ (హెచ్‌సీఎల్) ఇటీవల రాజస్థాన్ ఖేత్రీ వద్ద గల కాపర్ కాంప్లెక్స్ (కేసీసీ), మధ్య ప్రదేశ్ రాష్ట్రంలోని మలంజ్‌ఖండ్ వద్ద గల మలంజ్‌ఖండ్ కాపర్ ప్రాజెక్ట్ (ఎంసీపీ),

జార్ఖండ్‌లోని ఘాట్సిలాలో గల ఇండియన్ కాపర్ కాంప్లెక్స్ (ఐసీసీ), మహారాష్ట్రలోని ధలోజా వద్ద గల ధలోజా కాపర్ ప్రాజెక్ట్‌లవద్ద వద్ద ఆకర్షణీయమైన ఫోటో ప్రదర్శనను నిర్వహించింది. ఈ ఫోటోగ్రఫీ ఎగ్జిబిషన్‌లో దేశపు గొప్ప రాగి వారసత్వాన్ని ప్రదర్శనకుఉంచారు. రాగి ఉత్పత్తిలో హెచ్‌సిఎల్ పాత్ర దేశ స్వాతంత్ర్య పోరాటంపై ఫోటోలు ఈ ప్రదర్శనలో ఉన్నాయి. హెచ్‌సీఎల్ సంస్థకు చెందిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో ఫొటో ఎగ్జిబిషన్‌లో పాల్గొన్నారు, ఈ ప్రదర్శన దేశభక్తిని ప్రేరేపించింది. మన స్వాతంత్ర్య పోరాటానికి సంబంధించిన అరుదైన ఫోటోలను ప్రదర్శించడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందించింది.

టీడీపీ గుర్తింపు రద్దు చేయండి: ఈసీకి వైసీపీ ఫిర్యాదు

అమరావతి, అక్టోబర్ 28ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు మరోసారి వేడెక్కుతున్నాయి. టీడీపీ కార్యాలయంపై దాడి ఘటన తర్వాత వైసీపీపై టీడీపీ జాతీయ స్థాయిలో ఫిర్యాదు చేసింది. తాజాగా ఇప్పుడు వైసీపీ అదే దారిలో వెళ్లింది. టీడీపీ గుర్తింపు రద్దు చేయాలని వైసీపీ డిమాండ్ చేసింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘాన్ని వైసీపీ ఎంపీలు కలిశారు. టీడీపై ఈసీకి ఫిర్యాదు చేశారు. టీడీపీ గుర్తింపు రద్దు చేయాలని కోరారు.

కాగా, ఇటీవల టీడీపీ నేత పట్టాబి సీఎం జగన్ పై చేసిన అనుచిత వ్యాఖ్యల అనంతరం రాజకీయ పరిణామాలు వేగంగా మారాయి. టీడీపీ కార్యాలయంలపై వైసీపీ కార్యకర్తలు దాడి చేసింది. దీంతో టీడీపీ అధినేత చంద్రబాబు 36 గంటల దీక్ష కూడా చేశారు. అనంతరం ఢిల్లీ వెళ్లి రాష్ట్రపతికి వైసీపీపై ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే.

చంద్రబాబుపై అమిత్ షాకు ఎంపీ గోరంట్ల ఫిర్యాదు

న్యూఢిల్లీ, అక్టోబర్ 28కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను హిందూపురం వైఎస్సార్‌సీపీ ఎంపీ గోరంట్ల మాధవ్ కలిశారు. వైసీపీ ప్రభుత్వం, సీఎం జగన్ పై తెలుగుదేశం అధినేత చంద్రబాబు అసభ్యకరంగా మాట్లాడుతున్నారని ఫిర్యాదు చేశారు. మాధవ్ తో దాదాపు పది నిమిషాలు పాటు కేంద్ర హోంమంత్రి సమయం కేటాయించారు. ఆధారాలతో సహా తన లెటర్ ప్యాడ్ లో వివరాలు పొందుపరుస్తూ హోంమంత్రికి గోరంట్ల మాధవ్ అందజేశారు. తాము చేసిన ఫిర్యాదును పరిశీలిస్తానని హోం మంత్రి హామీ ఇచ్చినట్లు ఎంపీ గోరంట్ల మాధవ్ వెల్లడించారు.

నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్పీపీఏ) నేడు స్థోమత మరియు ఆవిష్కరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 28భారతదేశ 75వ స్వాతంత్ర్య వార్షికోత్సవం సందర్భంగా 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' ఏడాదంతా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఫార్మాస్యూటికల్స్ విభాగం ఆధ్వర్యంలోని నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్పీపీఏ) 2021 అక్టోబర్ 29న మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం ఐదు వరకూ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రత్యేక వెబ్‌నార్‌ను నిర్వహిస్తోంది. " స్థోమత మరియు ఆవిష్కరణ: అందరికీ నాణ్యమైన మందులను అందించడం" అనే అంశం ఈ వెబ్‌నార్ యొక్క ఇతివృత్తం.

భారత ప్రభుత్వ ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ ప్రొఫెసర్ కె. విజయరాఘవన్ వెబ్‌నార్‌కు అధ్యక్షత వహించి కీలకోపన్యాసం చేయనుండగా, భారత ప్రభుత్వ ఫార్మాస్యూటికల్స్ విభాగం కార్యదర్శి శ్రీమతి ఎస్. అపర్ణ తన అభిప్రాయాన్ని పంచుకుంటారు. ఫార్మాస్యూటికల్ మరియు వైద్య పరికరాల పరిశ్రమ, ఆరోగ్య సంరక్షణ సంఘం, విద్యాసంస్థలు మరియు ప్రభుత్వం నుండి వివిధ వాటాదారులు ఈ వెబ్‌నార్‌లో పాల్గొంటారు.ఐఐటీ ధన్‌బాద్, ఆస్ట్రేలియాలోని లా ట్రోబ్ విశ్వవిద్యాలయ అనుబంధ ప్రొఫెసర్ మరియు హైదరాబాద్‌లోని రెనోవిస్ ల్యాబ్స్ వ్యవస్థాపకులు మరియు చైర్మన్ ప్రొఫెసర్ జావేద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో ప్యానెల్ చర్చా కార్యక్రమం వెబ్‌నార్ సమయంలో జరుగుతుంది. వెబ్‌నార్‌లోని ప్యానెలిస్ట్‌లు చర్చలో ఉన్న అంశంతో అనుసంధానం ఉన్న వివిధ ప్రాంతాల నుండి వచ్చిన నిపుణులు పాల్గొంరు. ఈ చర్చలో నిపుణులైన ప్యానెలిస్టులు: డాక్టర్ వై.కె. గుప్తా, వైస్-ఛైర్ ఎస్ఎన్పీఎం సభ్యుడు, ఎస్సిఏఎంహెచ్పీ ; శ్రీ పంకజ్ పటేల్, జైడస్ కాడిలా ఛైర్మన్; డాక్టర్. ఎస్. చంద్రశేఖర్, డైరెక్టర్, సిఎస్ఐఆర్-ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసిటి); శ్రీ మనోజ్ ఝులానీ, డైరెక్టర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ యూహెచ్పీ/హెల్త్ సిస్టమ్స్ ఉ లైఫ్ కోర్సు, ఆగ్నేయ ఆసియా ప్రాంతీయ కార్యాలయం, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్లూహెచ్ఓ); శ్రీ దీపక్ బాగ్లా, మేనేజింగ్ డైరెక్టర్ ఉ సీఈఓ, ఇన్వెస్ట్ ఇండియా; మరియు డాక్టర్ రత్నా దేవి, ఇంటర్నేషనల్ అలయన్స్ ఆఫ్ పేషెంట్ ఆర్గనైజేషన్ (ఐఏపీఓ) వంచి ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొంటారు.

అందుబాటు ధరలో అందరికీ ఆరోగ్య సంరక్షణను తీసుకురావడానికి చేపట్టాల్సిన ఆవిష్కరణలకు ఈ చర్చలో ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. ఈ అంశంపై పలువురు నిపుణులు వారి అభిప్రాయాన్ని పంచుకుంటారు. అలాగే పరిశ్రమల అకాడెమియా సహకార రంగాలు, ఫైనాన్సింగ్ ఎంపికలు, ప్రపంచ ఉత్తమ పద్ధతులు మొదలైనవాటిని కూడా ప్యానెల్ చర్చలో కవర్ చేస్తారు.

ఉజ్బెకిస్తాన్ అధ్యక్ష ఎన్నికలకు అంతర్జాతీయ పరిశీలకునిగా హాజరైన భారత ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ శ్రీ సుశీల్ చంద్ర

న్యూఢిల్లీ, అక్టోబర్ 28ఉజ్బెకిస్తాన్ కేంద్ర ఎన్నికల సంఘం చైర్మన్ నుంచి అందిన ఆహ్వానం మేరకు 2021 అక్టోబర్ 24న జరిగిన ఆ దేశ అధ్యక్ష ఎన్నికకు భారత ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ శ్రీ సుశీల్ చంద్ర అంతర్జాతీయ పరిశీలకునిగా వ్యవహరించారు. ఆయనతో పాటు ముగ్గురు సభ్యులతో కూడిన బృందం ఉజ్బెకిస్తాన్ అధ్యక్ష ఎన్నికల పర్యవేక్షణ లో పాల్గొంది. ఈ ఎన్నికలు ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి కల్పించాయి. ఆ దేశ నూతన ఎన్నికల నియమావళి ప్రకారం ఈ ఎన్నిక నిర్వహించారు.

పర్యటనలో భాగంగా రెండు దేశాల మధ్య ఎన్నికల సహకారంపై ఉజ్బెకిస్తాన్ కేంద్ర ఎన్నికల సంఘం చైర్మన్ జైనిద్దిన్ ఎం నిజాంఖోద్ జావ్ భారత ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ శ్రీ సుశీల్ చంద్ర అక్టోబర్ 21వ తేదీన చర్చలు జరిగాయి. తన ఆహ్వానాన్ని మన్నించి ఎన్నికల పర్యవేక్షణకు వచ్చిన శ్రీ సుశీల్ చంద్ర కు జైనిద్దిన్ ఎం నిజాంఖోద్ జావ్ ధన్యవాదాలు తెలిపి తమ దేశంలో ఎన్నికల నిర్వహణకు అమలు చేస్తున్న చర్యలను వివరించారు. సింగిల్ ఎలక్ట్రానిక్ ఓటర్ల జాబితా, పోలింగ్ రోజున వ్యక్తిగత ఓటింగ్ కోసం ఏర్పాట్లు, ముందుగా ఓటు వేయడానికి కల్పిస్తున్న సౌకర్యాలు, కోవిడ్ భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను ఆయన వివరించారు. భారతదేశంలో ఇటీవల నిర్వహించిన ఎన్నికల వివరాలను వివరించిన శ్రీ సుశీల్ చంద్ర రెండు దేశాల మధ్య ఎన్నికల నిర్వహణకు సంబంధించి కలిసి పనిచేయడానికి గల అవకాశాలను ప్రస్తావించారు. ఎన్నికల సహకారం పై రెండు దేశాల మధ్య అవగాహన కుదిరితే ఉజ్బెకిస్తాన్ ఎన్నికల అధికారుల కోసం శిక్షణ, సామర్థ్యం పెంపు కార్యక్రమాలను నిర్వహించడానికి భారత ఎన్నికల సంఘం సిద్ధంగా ఉందని ఆయన చెప్పారు. ఎన్నికల సందర్భంగా భారత ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న అంతర్జాతీయ సందర్శకుల కార్యక్రమంలో ఉజ్బెకిస్తాన్ ఎన్నికల సంఘం ప్రతినిధులు పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. వీరికి శిక్షణ కూడా ఇస్తున్నామని అన్నారు.

ఉజ్బెకిస్థాన్ ఎన్నికల చట్టం ప్రకారం ఆ దేశ అధ్యక్షుని పదవీ కాలం అయిదు సంవత్సరాలుగా ఉంటుంది. దేశాన్ని ఒకే నియోజకవర్గంగా దీనికోసం పరిగణిస్తారు. ఉజ్బెకిస్తాన్‌లో మూడు అంచెల ఎన్నికల వ్యవస్థ అమలులో ఉంది. కేంద్ర ఎన్నికల కమిషన్, 14 జిల్లాల ఎన్నికల కమిషన్లు , 10,760 ప్రాంతీయ ఎన్నికల కమిషన్లు ఎన్నికల భాధ్యతలను నిర్వర్తిస్తున్నాయి. దేశంలో 20 మిలియన్ ఓటర్లు ఉన్నారు. 3000 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అధ్యక్ష ఎన్నికలో ముందుగా ఓటు వేసే సౌకర్యాన్ని కల్పించారు. అక్టోబర్ 14 నుంచి 20 వ తేదీ వరకు కల్పించిన ఈ సౌకర్యాన్ని 421618 మంది ఉపయోగించుకున్నారు. వీరిలో విదేశాల్లో నివసిస్తున్న 120524 మంది ఉన్నారు.

నమోదైన రాజకీయ పార్టీలు మాత్రమే ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థులను నిలబెట్టడానికి అధికారం కలిగి ఉంటాయి. అధ్యక్ష ఎన్నికల్లో ఒక మహిళతో సహా అయిదుగురు అభ్యర్థులు పోటీ చేశారు. ఎన్నికల ప్రచార వ్యయాన్ని ప్రభుత్వం నమకూర్చింది. దేశంలోని ప్రధాన కేంద్రాలలో పోటీ చేసిన అయిదుగురు అభ్యర్థుల ఫోటోలు వారి వివరాలతో బోర్డులను ఏర్పాటు చేశారు.

ఎన్నికల సంస్థాగత వివరాలను తెలుసుకోవడానికి భారత బృందం 7,14 జిల్లాల్లో పర్యటించి ఆ దేశంలో అమలవుతున్న నిబంధనలు, ఎన్నికల సంఘం చేసిన ఏర్పాట్లను పర్యవేక్షించింది. పోలింగ్ కేంద్రాలను సందర్శించిన బృందం ఎన్నికల సరళిని పరిశీలించింది. ఎన్నికల జాబితా, ఓటర్లను గుర్తించడం, ముందుగా ఓటు వేసే సౌకర్యం, పెద్దలు వికలాంగులకు కల్పించిన సౌకర్యాలు, కోవిడ్ భద్రతా చర్యలు, బ్యాలెట్ పత్రాల ఉపయోగం తదితర అంశాలను భారత బృందం పరిశీలించింది.

పోలింగ్ కేంద్రాల్లో రాజకీయ పార్టీలు/ అభ్యర్థుల ప్రతినిధులకు ప్రవేశం కల్పించిన అంశాన్ని భారత బృందం గుర్తించింది. పాసుపోర్టు లేదా డ్రైవింగ్ లైసెన్స్ ఆధారంగా ఓటర్లను గుర్తించడం జరుగుతోంది. మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకుంటున్న వారి వివరాలు, ఇళ్ల నుంచి ఓటు వేస్తున్న ఓటర్ల వివరాలను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారు. ఎలక్ట్రానిక్ విధానంలో అధికారులు గంటకు ఒకసారి ఓటింగ్ సరళిని కేంద్ర ఎన్నికల సంఘానికి పంపుతున్నారు.

పర్యటనలో భాగంగా శ్రీ సుశీల్ చంద్ర ఉజ్బెకిస్థాన్‌లోని భారత రాయబారి శ్రీ మనీష్ ప్రభాత్ నేతృత్వంలోని భారత రాయబార కార్యాలయ అధికారులతో చర్చలు జరిపారు.సర్వీస్ ఓటర్లు ఓటు వేయడానికి రూపొందించిన ఎలక్ట్రానిక్ బదిలీ పోస్టల్ బ్యాలెట్ సిస్టమ్ సౌకర్యాలను శ్రీ సుశీల్ చంద్ర వారికి వివరించారు. అనంతరం తాష్కెంట్‌లో ఉన్న నాన్-రెసిడెంట్ ఇండియన్ కమ్యూనిటీ ప్రతినిధులతో భారతీయ ఎన్నికల నిర్వహణపై జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

తాష్కెంట్‌లోని భారతదేశ రెండవ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి స్మారక చిహ్నం దర్శించిన ఎన్నికల ప్రధాన కమిషనర్ ఆయనకు నివాళులు అర్పించారు.

దేశంలో ఎరువుల కొరత వదంతులను తిప్పి కొట్టేందుకు పత్రికా సమావేశాన్ని నిర్వహించిన భగవంత్ ఖూబా

న్యూఢిల్లీ, అక్టోబర్ 28దేశంలో ఎరువుల కొరత ఉందంటూ వచ్చిన వదంతులను తిప్పి కొ?ట్టేందుకు కేంద్ర రసాయినాలు, ఎరువుల శాఖ సహాయ మంత్రి భగవంత్ ఖూబా పత్రికా విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఆ వదంతులు ఆధారం లేని అసత్యాలని పేర్కొంటూ, ఎరువుల కొరత ఉందంటూ వస్తున్న వదంతులను నమ్మవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు.

వికాస్‌సౌధలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, కర్నాటకలలో గత రెండేళ్ళుగా సమ్మిళిత ఎరువుల (కాంప్లెక్స్ ఫెర్టిలైజర్) వినియోగం పెరిగిందని ఖూబా చెప్పారు. సమ్మిళిత ఎరువులను వినియోగం వల్ల రాష్ట్రంలో రైతులు లబ్దిపొందుతారన్నారు. డిఏపి కన్నా కూడా ఈ సమ్మిళిత ఎరువులు మెరుగైన ఫలితాలను ఇస్తాయని ఆయన చెప్పారు. అందుకే ప్రభుత్వం డిఏపికి మదులుగా సమ్మిళిత ఎరువుల కొనుగోలును సిఫార్సు చేస్తోందని వివరించారు.

దేశంలోని కొన్ని ప్రాంతాలలో ఎరువుల కొరత రాబోతోందని, వచ్చే నాలుగు నెలల కోసం రైతులు ఎరువులను సేకరించుకోవాలనే వదంతులు వస్తున్నాయని ఆయన చెప్పారు. ఈ వదంతులు అసత్యమైనవి, నిరాధారమైనవని స్పష్టం చేశారు. ఎరువుల శాఖకు ఇన్‌ఛార్జి మంత్రి గా, వారికి అవసరమైనంత ఎరువులను అందుబాటులో ఉంచుతానని రైతులకు హామీ ఇస్తున్నానని ఆయన అన్నారు.

ఈ ఏడాది నానో యూరియా ఉత్పత్తి పెరిగిందని, నానో డిఏపి ఉత్పత్తి వచ్చే సంవత్సరం ప్రారంభం అవుతుందని ఖూబా తెలిపారు. కర్నాటకలో 22 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. రబీ కాలానికి 2 లక్షల మెట్రిక్ టన్నుల డిఏపి అవసరమని, దానిని ఉత్పత్తి చేస్తామని చెప్పారు. రెండు పరిశ్రమలలో మేము చర్య తీసుకున్నామని తెలిపారు. కర్నాటక రాష్ట్ర వ్యాప్తంగా ఈ రుతుపవనాల కాలంలో మంచి వర్షాలు పడ్డాయని, దాదాపు 78.51 లక్షల హెక్టేర్లలో నాట్లు పడ్డాయని వెల్లడించారు. నాట్ల కోసం అవసరమైన మూల పదార్థాల సరఫరాను రాష్ట్రం తగినంతగా పరిష్కరించిందని, కేంద్ర ప్రభుత్వం వాటాగా జిల్లాలకు ఎరువుల సరఫరా చేసేందుకు ఏర్పాట్లు జరిగాయని ఆయన పేర్కొన్నారు.

గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రికి డివిడెండ్ చెక్కులను అందచేసిన ఎన్‌బిసిసి, హెచ్‌ఎస్‌సిఎల్

న్యూఢిల్లీ, అక్టోబర్ 28ఆర్థిక సంవత్సరం 2020-21కు గాను వాటాదారులకు మొత్తం రూ. 52.24 కోట్ల డివిడెండ్లను (లాభాలలో భాగం) ఎన్‌బిసిసి ఇండియా లిమిటెడ్ చెల్లించింది. ఈ మేరకు రూ. 52.24 కోట్ల చెక్కును అంతిమ డివిడెండ్‌గా గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రిత్వ శాఖ కార్యదర్శి దుర్గా శంకర్ మిశ్రా, అదనపు కార్యదర్శి కమ్రాన్ రిజ్వీ, ఎన్‌బిసిసి (ఫైనాన్స్) డైరెక్టర్ శ్రీమతి సుఖే సమక్షంలో మంత్రి హర్‌దీప్ సింగ్‌కు ఎన్‌బిసిసి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పవన్ కుమార్ గుప్తా బుధవారంనాడు అందచేశారు.

ఎన్‌బిసిసి (ఇండియా) లిమిటెడ్ అనుబంధ సంస్థ అయిన హిందుస్తాన్ స్టీల్‌వర్క్స్ కనస్ట్రక్షన్ లిమిటెడ్ (హెచ్‌ఎస్‌సిఎల్) కూడా అంతిమ డివిడెండుగా ఆర్థిక సంవత్సరం 2020-21కి గాను రూ. 4.36 కోట్లను (ఇందులో రూ. 1.68 కోట్ల డివిడెండు, రూ. 2.68 కోట్ల ఇంటెరిమ్ డివిడెండ్ ఉన్నాయి) భారత ప్రభుత్వానికి చెల్లించింది.

దాడులపై రాజకీయ అపోహలు వద్దన్న డీఐజీ రంగనాథ్

నల్లగొండ, అక్టోబర్ 28: గంజాయి ఆపరేషన్ విషయంలో అసలేం జరిగింది. వాస్తవాలేమిటి.. తెలంగాణ సీఎం చెబితేనే రైడ్స్ చేశాం.. కానీ దీన్ని రాజకీయ అంశంగా ఎందుకు మారుస్తున్నారు..? అనే అంశాలను డీఐజీ రంగనాథ్ మీడియాకు వెల్లడించారు. వై.ఎస్.ఆర్. సిపి ఎంపీ విజయసాయి రెడ్డి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సరిహద్దు జిల్లా పోలీస్ అధికారి పేరుతో చేసిన

మొబైల్ సంబంధిత భద్రతా అవగాహనపై కరపత్రాలు విడుదల

న్యూఢిల్లీ, అక్టోబర్ 28డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్, ఎఖఐఎం (యూ డ ఎఖ రాష్ట్రాలు కలిపి) 25 అక్టోబర్ 2021 నుండి 1 నవంబర్ 2021 వరకు విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్‌ని జరుపుకుంటుంది. వేడుకలలో భాగంగా, శ్రీ జె వి రాజా రెడ్డి, ఎూ, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (అడ్మినిస్ట్రేషన్), ఎఖఐఎం, (తెలంగాణ డ ఆంధ్ర) టెలికాం శాఖ, హైదరాబాద్ ప్రజల సాధారణ అవగాహన, భద్రత కోసం మొబైల్ సంబంధిత భద్రతపై ఒక కరపత్రాన్ని విడుదల చేశారు.

ఈ సందర్భంగా శ్రీరాజారెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాలంలో సైబర్ క్రైమ్ కింద నమోదైన కేసుల సంఖ్య భారీగా పెరిగిందని, దేశవ్యాప్తంగా నమోదైన సైబర్ నేరాల్లో 10 శాతానికి పైగా తెలంగాణ రాష్ట్రం లోనే నమోదైనట్లు తెలిపారు. మన జనాభాలో దాదాపు 50% మంది ఇంటర్నెట్‌ని ఉపయోగిస్తున్నారని, చైనా తర్వాత ఆన్‌లైన్ వ్యాపారంలో మనం 2వ స్థానంలో ఉన్నామని ఆయన తెలిపారు.

అమాయక ప్రజానీకం కష్టపడి సంపాదించిన డబ్బును మోసం చేస్తున్న రోజుల్లో వివిధ ఆర్థిక మోసాలు పెరిగిపోతున్నందున మొబైల్ సంబంధిత సెక్యూరిటీ అంశాల గురించి సామాన్య ప్రజలకు అవగాహన కల్పించడం ప్రాముఖ్యతను శ్రీ జి. గౌరీ శంకర్ ఎూ, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (టెలికాం సెక్యూరిటీ) వివరించారు.

అవగాహన కరపత్రం శాఖ మోసాలు, ఐజఅ మోసాలు, ఖిఖీ కోడ్ మోసాలు, స్మార్ట్ ఫోన్ స్మిషింగ్, మొబైల్ టవర్ మోసాలు, నకిలీ కాల్ సెంటర్ మోసాలు, సెక్స్‌టార్షన్ నేరాలు, రుణం/బహుమతి/ఉద్యోగ మోసాలు మొదలైన వాటితో పాటు ముందస్తు జాగ్రత్తలు, ఫిర్యాదులు వంటి అత్యంత సాధారణంగా గమనించిన మోసాలను వివరిస్తుంది. రిపోర్టింగ్ మెకానిజం మరియు ముఖ్యమైన చేయవలసినవి డ చేయకూడనివి కూడా ఈ కరపత్రం లో వివరంగా ఇవ్వడం జరిగింది. శ్రీ జి వి రమణ రావు, ఎూ, ఆఆఉ (కాంప్లియన్స్) ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

సంగారెడ్డి, అక్టోబర్ 28:: రైతు సంక్షేమానికి టీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. కొల్చారం మండల పరిధిలోని కొంగోడు, నాయిన్‌జలాల్‌పూర్, పోతిరెడ్డిపల్లి, వసురాంతండా, కొల్చారం, వెంకటాపూర్, పోతంశెట్‌పల్లి, అప్పాజిపల్లి, కిష్టాపూర్, రాంపూర్, చిన్నాఘన్‌పూర్, సంగాయిపేట, కోనాపూర్, ఏటిగడ్డమాందాపూర్, రంగంపేట గ్రామాల్లో ఫ్యాక్స్, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేంద్రం వద్దన్నా రైతులు నష్టపోకూడదనే సీఎం కేసీఆర్ ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకున్నాడన్నారు. వచ్చే యాసంగిలో రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలన్నారు.

కార్యక్రమంలో జడ్పీటీసీ మేఘమాల, ఎంపీపీ మంజుల, ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గౌరిశంకర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు మంజుల, మన్నె శ్రీనివాస్, కర్రె లచ్చయ్య, సువర్ణ, ఉమ, ఝాన్సీరాణి, గోదావరి, నాగాగరాణి, రాంరెడ్డి, ఇందిర, మానస, సుజాత, విష్ణువర్ధన్‌రెడ్డి, మాధవి, రమేష్, వీరారెడ్డి, వైస్ ఎంపిటిసీలు అరుణ, భాగ్యలక్ష్మి, ఎల్లయ్య, మండల వ్యవసాయాధికారి బాల్‌రెడ్డి, గిర్దావర్ శ్రీహరి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగె రమేష్, సొసైటీ చైర్మన్లు కృపాకర్‌రెడ్డి, మనోహర్, మన్నె రాములు, మల్లేశంగౌడ్, ఐకెపి ఏపీఎం సుసిల్వ పాల్గొన్నారు.

తిమ్మ సముద్రంలో మిజోరాం గవర్నర్

ఒంగోలు, అక్టోబర్ 28: తన సొంత గ్రామానికి రావడానికి సంతోసంగా ఉందని మిజోరాం గవర్నర్ కంభంపాటి హరిబాబు అన్నారు. గురువారం ఎన్. జి.పాడు మండలం తిమ్మ సముద్రం గ్రామంలో ఆయన పర్యటించారు. తిమ్మసముద్రం గ్రామంలో ఇటీవల చనిపోయిన ఆయన సోదరి అన్నపూర్ణమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మిజోరాం గవర్నర్ ను జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, జిల్లా ఎస్.పి.మల్లికా గార్గ్ , చీరాల ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి, ఎస్. ఎన్. పాడు ఎమ్మెల్యే టి.జె.ఆర్. సుధాకర్ బాబు, కరణం వెంకటేష్, మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ రావు, మాజీ ఎమ్మెల్యే సాంబయ్య మర్యాద పూర్వకంగా కలిశారు.

యాదాద్రికి మంత్రి మల్లారెడ్డి 3 కిలోల బంగారం విరాళం

హైదరాబాద్ , అక్టోబర్ 28: ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపుమేరకు యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహాస్వామి ఆలయ విమాన గోపురం బంగారం తాపడం కోసం రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి భూరి విరాళాన్ని అందించారు. 3 కిలోల బంగారం విలువ చేసే నగదును ఆలయ అధికారులకు మంత్రి మల్లారెడ్డి గురువారం ఉదయం అందజేశారు. మేడ్చల్ నియోజకవర్గం తరపున మూడు కిలోల బంగారాన్ని విరాళంగా ఇచ్చినట్లు మంత్రి చెప్పారు. తన కుటుంబం తరపున కిలో బంగారం, నియోజకవర్గం టీఆర్ఎస్ పార్టీ తరపున 2 కిలోల బంగారం సమర్పించినట్లు మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు.

మంత్రి మల్లారెడ్డి మొత్తం రూ. 1.75 కోట్ల నగదు అందించారు. ఇందులో రూ. కోటి నగదు కాగా, రూ. 75 లక్షల విలువైన చెక్కులు ఉన్నాయి.

ఘట్‌కేసర్‌లోని క్యాంపు కార్యాలయం నుంచి మంత్రి మల్లారెడ్డితో పాటు ఆయన కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు యాదాద్రికి ప్రదర్శనగా వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డికి ఆలయ ఈవో గీత, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం ఆ నగదును మంత్రి అందజేసి, స్వామి వారిని దర్శించుకున్నారు.

ఆసియా శిఖర సమ్మేళనంలో పాల్గొన్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 28ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ బుధవారం 16వ తూర్పు ఆసియా శిఖర సమ్మేళనం లో వీడియో కాన్ఫరెన్స్ విధానంలో పాల్గొన్నారు. ఇఎఎస్ మరియు ఆసియాన్ అధ్యక్ష హోదా లో బ్రూనేయి 16వ తూర్పు ఆసియా శిఖరాగ్ర సదస్సు ను నిర్వహించింది. సమ్మేళనం లో ఆసియాన్ దేశాల నేతల తో పాటు ఇఎఎస్ లోని ఇతర దేశాలు సహా ఆస్ట్రేలియా, చైనా, జపాన్, దక్షిణ కొరియా, రష్యా, అమెరికా మరియు భారతదేశం ల నేత లు పాలుపంచుకొన్నా రు. భారతదేశం ఇఎఎస్ లో క్రియాశీల భాగస్వామ్యాన్ని కలిగిఉంది. ప్రధాన మంత్రి పాల్గొన్న 7వ తూర్పు ఆసియా శిఖర సమ్మేళనం ఇది.

ఇండో-పసిఫిక్ ప్రాంతం లో అగ్ర భూమిక ను పోషించడం లో ఇఎఎస్ యొక్క ప్రాధాన్యాన్ని ప్రధాన మంత్రి శిఖర సమ్మేళనం లో పునరుద్ఘాటిస్తూ, ఈ సంస్థ కీలకమైన వ్యూహాత్మక అంశాలపై చర్చించడం కోసం దేశాల ను ఒక చోటు కు తీసుకువస్తోందన్నారు. టీకామందు, చికిత్స సంబంధి సామగ్రి సరఫరాల ద్వారా కోవిడ్-19 మహమ్మారి పై పోరాడడం లో భారతదేశం ప్రయాసల ను గురించి ప్రధాన మంత్రి వివరించారు. మహమ్మారి తరువాత భారతదేశం మరోమారు తన కాళ్ల మీద నిలబడడం లో సాయపడ్డ "ఆత్మనిర్భర్ భారత్" ఉద్యమాన్ని గురించి ఆయన వివరించారు. ప్రపంచం లో ఉత్పాదకత ను పెంచాలని, ఆ ఉత్పాదనల ను పరస్పరం పంచుకోవడం లో ఆటుపోటుల ను తట్టుకొని నిలబడేందుకు పూచీపడాలని ఆయన కోరారు. ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, ఇంకా జలవాయువుల ను ప్రభావితం చేయనటువంటి జీవన శైలి కి మధ్య ఉత్తమమైన సంతులనాన్ని సంతరించవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. ప్రాంతీయ, అంతర్జాతీయ విషయాల పైన కూడా చర్చించడం జరిగింది. ఆయా అంశాల లో ఇండో-పసిఫిక్, దక్షిణ చైనా సముద్రం, యుఎన్ సిఎల్ఓఎస్, ఉగ్రవాదం, కొరియా ద్వీపకల్పం, మ్యాంమార్ లలో స్థితి వంటివి ప్రస్తావన కు వచ్చాయి. ప్రధాన మంత్రి ఇండో-పసిఫిక్ ప్రాంతం లో "ఆసియాన్ సెంట్రలిటీ'' పై పునరుద్ఘాటించారు. ఇండో-పసిఫిక్ ప్రాంతం లో ఆసియాన్ భూమిక (ఎఒఐపి) లోను, ఇండో-పసిఫిక్ ఓశన్ స్ ఇనిశియేటివ్ (ఐపిఒఐ) లోను భారతదేశం క్రియా శీలత్వాన్ని ప్రత్యేకం గా ప్రస్తావించారు. మానసిక ఆరోగ్యం , పర్యటన ల మాధ్యమం ద్వారా ఆర్థిక వ్యవస్థ తిరిగి పుంజుకోవడం, సుస్థిరమైన రీతి న కోలుకోవడం.. ఈ మూడు అంశాల మీద మూడు ప్రకటనల ను ఇఎఎస్ నేత లు ఆమోదించారు. ఈ మూడు ప్రకటనల ను ప్రాయోజితం చేసిన దేశాల లో భారతదేశం కూడా భాగం పంచుకొంది. మొత్తం మీద ప్రధాన మంత్రి కి, ఇఎఎస్ నేతల కు మధ్య దృష్టికోణాల తాలూకు ఫలప్రదమైనటువంటి ఆదాన ప్రదానం లో ఈ సమ్మేళనం చాలా వరకు సఫలం అయింది.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేది భారతీయ సాంకేతికవ్యవస్థ వృద్ధికి గతిశక్తిని అందిస్తుంది: ఎంఓఎస్ ఎంఈఐటివై శ్రీ రాజీవ్ చంద్రశేఖర్

న్యూఢిల్లీ, అక్టోబర్ 28"ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేది భారతీయ పర్యావరణ వ్యవస్థ వృద్ధికి ఒక గతిశక్తిని కలిగిస్తుంది" అని 5వ అసోచామ్ కాన్ఫరెన్స్ - ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ రిసైలెంట్ ఇంటెలిజెన్స్‌లో భారత ప్రభుత్వ స్కిల్ డెవలప్‌మెంట్ మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మరియు ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎంఈఐటివై) సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. అసోసియేటెడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (అసోచామ్) ద్వారా ఈ సదస్సు వర్చువల్ మోడ్ ద్వారా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేది కొందరికి పెద్ద వ్యాపారం కావచ్చు,

అయితే భారత ప్రభుత్వానికి, పాలనా డెలివరీ, వ్యవసాయ కార్యక్రమాలు, రక్షణ, భద్రతను మెరుగుపరచడానికి ఇప్పటికే ఉన్న స్టాక్‌లపై ఏఐ- అల్గారిథమ్‌లు, లేయర్‌లను ఉపయోగించడం అని అర్థం. మరియు ఇంటెలిజెన్స్ సంబంధిత కార్యక్రమాలు, రాబడి/పన్ను వసూళ్లు అలాగే న్యాయ మరియు చట్టానికి సంబంధించిన కార్యక్రమాల్లో భాగమవుతుంది. ఏఐ పట్ల ప్రభుత్వ విధానాన్ని పంచుకుంటూ, "మేము ఏఐని సృష్టిస్తాము.

అందులో రిస్క్ మేనేజ్‌మెంట్ డ నైతిక వినియోగం యొక్క గుణాత్మక అంశాలు అంతర్నిర్మితం " అని తెలిపారు.

భారతదేశంలో ఏఐ వృద్ధిలో అద్భుతమైన వేగాన్ని సృష్టించే మూడు ప్రధాన అంశాలను కూడా శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ హైలైట్ చేశారు. మొదట, గ్రామీణ బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ ప్రోగ్రామ్‌భారత్‌నెట్ గ్రామీణ కుటుంబాలను ఇంటర్నెట్‌తో కనెక్ట్ చేయడానికి ప్రయత్నిస్తున్నందున భారతదేశం త్వరలో అతిపెద్ద అనుసంధానిత దేశంగా అవతరించడం గురించి ప్రస్తావించారు. ప్రస్తుతం 800 మిలియన్ల మంది భారతీయులు ఇంటర్నెట్‌ను ఉపయోగిస్తున్నారు.

వచ్చే రెండేళ్లలో ఈ సంఖ్య 100 కోట్లు దాటుతుందని అంచనా. రెండవది, డిజిటల్ ఇండియా కార్యక్రమం. ఇప్పటికే పబ్లిక్ సర్వీసెస్, ఫిన్‌టెక్, హెల్త్ డ ఎడ్యుకేషన్ మొదలైన వాటిలో ఆవిష్కరణలలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపింది మరియు మూడవది, ప్రభుత్వం మరియు మొత్తం ఆర్థిక వ్యవస్థ యొక్క వేగవంతమైన డిజిటలైజేషన్ దేశంలో డిజిటల్ స్వీకరణ రేటును పెంచుతుంది.

అవకాశాలను వాస్తవంగా మార్చడంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం యొక్క చురుకైన విధానాన్ని కూడా శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ హైలైట్ చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద సాంకేతికతతో నడిచే టీకా కార్యక్రమం యొక్క విజయాన్ని ఉదహరిస్తూ '' భారతదేశం సామర్థ్యాన్ని గుర్తించేలా చేయడానికి అనేక దశాబ్దాలుగా బహుళ కథనాలు నిర్మించబడ్డాయి. అయితే, గత 7 సంవత్సరాలుగా నిర్ణయాత్మక నాయకత్వం మరియు చురుకైన విధానాల కలయిక సంభావ్యతను వాస్తవంగా ఎలా మార్చగలదో మేము చూశాము.'' అని తెలిపారు.

"2021లో మా ఆశయాలు 2014లో ఉన్నదానికంటే చాలా ఎక్కువ. ఈ ఆశయాలపై మరియు రాబోయే రోడ్ మ్యాప్‌పై మాకు పూర్తి స్పష్టత ఉంది. 1 ట్రిలియన్ డాలర్ డిజిటల్ ఎకానమి లక్ష్య సాధన మన మనస్సులో స్పష్టంగా ఉంది "అంటూ శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ తన ప్రసంగం ముగించారు.

60 కొత్త డిజైన్‌లతో మరింత ఆకర్షణీయంగా ఖాదీ వస్త్రాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 28ఖాదీ వస్త్రాల సరళత, స్వచ్ఛత, మన్నిక అంశాలు ప్రతిబింబించే విధంగా ఢిల్లీలో ఖాదీ ఫ్యాషన్ షో జరిగింది. నిన్న సాయంకాలం హోటల్ అశోకాలో ఖాదీ మరియు విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ (కేవీఐసి) నిర్వహించిన ఈ షో సందర్శకులను ఆకట్టుకుంది. ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సహకారంతో ఖాదీ మరియు విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్(కేవీఐసి) నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రముఖ డిజైనర్, కమిషన్ సభ్యుడు శ్రీ సునీల్ సేథీ పర్యవేక్షణలో జరిగింది. దీనిలో వర్ధమాన డిజైనర్లు రూపొందించిన 60 డిజైన్లను ప్రదర్శించారు. ఖాదీ మరియు విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ నిర్వహించిన ఖాదీ డిజైనర్ల పోటీ ద్వారా వీరిని ఎంపిక చేయడం జరిగింది. తొలి మూడు స్థానాల్లో నిలిచిన డిజైనర్లకు అవార్డులు అందజేశారు.

ఖాదీని అత్యంత నైతికమైన వస్త్రంగా, ఎక్కువ కాలం మన్నే వస్త్రంగా డిజైన్ రూపొందించిన డిజైనర్ స్వాతి కపూర్ మొదటి బహుమతిగా 10 లక్షల నగదు పురస్కారాన్ని అందుకున్నారు.

19వ శతాబ్దంలో శామ్యూల్ టేలర్ కొలెరిడ్జ్ రాసిన "కుబ్లా ఖాన్" అనే పద్యం నుంచి ప్రేరణ పొంది స్వాతి కపూర్ దీనికి రూపకల్పన చేశారు.

దుస్తుల రూపకల్పన లో బ్లాక్ ప్రింటింగ్, హ్యాండ్ క్రోచెట్ మరియు హ్యాండ్ ఎంబ్రాయిడరీ లాంటి మెళకువలను ఉపయోగించి సాదా మరియు సెల్ఫ్ చెక్‌లో స్వాతి రూపొందించి దుస్తులు ఆకర్షణీయంగా ఉన్నాయి.

డిజైనర్ ధృవ్ సింగ్ రెండవ స్థానంలో నిలిచి అయిదు లక్షల రూపాయల నగదు బహుమతిని అందుకున్నారు. కార్తీక మాసంలో పౌర్ణమి రాత్రి తన భక్తులు/ ప్రేమికులతో కలిసి నృత్యం చేస్తున్న కృష్ణుడి పెయింటింగ్ నుండి ప్రేరణ పొంది ఆయన తన డిజైన్ రూపొందించారు.

సుఖం, సౌలభ్యంతో కూడిన వస్త్రాలను ధరించామన్న అనుభూతి కల్పిస్తూ ఖాదీకి కాస్త పండుగ రూపాన్ని అందించే విధంగా వీటి రూపకల్పన జరిగింది సాధారణ ఖాదీ వస్త్రం ఉపయోగించిన సింగ్ దానిపై బెంగాల్ ,గుజరాత్‌కు చెందిన కళాకృతులను పూర్తిగా చేతితో ఎంబ్రాయిడరీ చేసి ప్యూర్ జరీని ఉపయోగించారు.

డిజైనర్లు కౌశల్ సింగ్ మరియు గౌరవ్ సింగ్ లు సంయుక్తంగా మూడవ బహుమతిగా 2 లక్షల రూపాయలను కైవసం చేసుకున్నారు. దుస్తుల తయారీకి కౌశల్ ప్లెయిన్ వీవ్ ఖాదీ మరియు బ్లూ ఖాదీ డెనిమ్ ఉపయోగించాడు.

ప్రింట్ ఆర్ట్‌వర్క్ చక్కటి కళాకారులతో దుస్తులను రూపొందించారు. డిజైనర్ గౌరవ్ జీరో వేస్ట్ డిజైన్ టెక్నిక్ మరియు కాంట్రాస్ట్ స్టిచ్ లైన్ వివరాలను ఉపయోగించి ఖాదీ కాటన్ దుస్తులకు రూపకల్పన చేశారు.

ప్రజలకు కొత్త డిజైన్లను పరిచయం చేసి ఖాదీకి అధునాతన రూపాన్ని ఇవ్వాలన్న లక్ష్యంతో ఆల్-ఇండియా ఖాదీ డిజైనర్ల పోటీ నిర్వహించబడింది. ఈ పోటీలో పాల్గొనడానికి ఆసక్తి చూపుతూ యువ ఫ్యాషన్ డిజైనర్ల నుంచి 393 నామినేషన్లు అందాయి .

10 మంది ఉత్తమ డిజైనర్‌లను ఎంపిక చేయడానికి ఫ్యాషన్ డిజైనర్లు, డిజైన్ ఇన్‌స్టిట్యూట్‌ల నిపుణులు కేవీఐసి ఉన్నతాధికారులు సభ్యులుగా ఒక స్క్రీనింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. ప్రదర్శన సందర్భంగా జ్యూరీ ముగ్గురు విజేతలను ఎంపిక చేసింది.

ప్రదర్శనలో ప్రదర్శించిన డిజైన్లతో తయారైన ఖాదీ వస్త్రాలు త్వరలో ఖాదీ ఇండియా అవుట్‌లెట్లలో డిజైనర్ వేర్‌గా అందుబాటులోకి తీసుకురానున్నట్లు కెవిఐసి చైర్మన్ శ్రీ వినయ్ కుమార్ సక్సేనా తెలిపారు.

గ్రంథాలయం ఏర్పాటుకు స్థల సేకరణ చేపట్టండి : మంత్రి వేముల

నిజామాబాద్, అక్టోబర్ 28జిల్లా గ్రంథాలయ నూతన భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కోరుతూ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆయాచితం శ్రీధర్‌తో కలిసి నిజామాబాద్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎల్ఎంబీ రాజేశ్వర్ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని కోరారు. గురువారం హైదరాబాద్‌లోని మంత్రి వేముల నివాసంలో వారు కలిసి విజ్ఞప్తి చేశారు.

వెంటనే స్పందించిన మంత్రి వేముల ఆదేశాల మేరకు బాల్కొండ నియోజక వర్గంలో పర్యటించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ భీంగల్ లో పాత భవనం స్థలంలో కొత్త భవనం నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.

మోర్తాడ్ గ్రంథాలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని మంత్రికి తెలుపగా..ఆ పనులను వెంటనే మంజూరు చేసి మొదలుపెట్టాలని మంత్రి ఆదేశించారు. మోర్తాడ్ లో గ్రంథాలయం చుట్టూ ప్రహరీ గోడ తో పాటు పోటీ పరీక్షల కోసం సమాయత్తమయ్యే యువతి యువకుల కోసం ఒక హాల్ నిర్మించాలని మంత్రిని రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ శ్రీధర్‌ని కోరారు. జిల్లా గ్రంథాలయం తో పాటు జిల్లా లోని అన్ని గ్రంథాలయాలలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల మెటీరియల్ అందుబాటులో ఉంచాలని, దానికి సంబం ధించి అదనపు నిధులు సమకూర్చాలని రాష్ట్ర గ్రంథాలయ

నాలుగేళ్ల సమీకృత టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ను నోటిఫై చేసిన విద్యా మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, అక్టోబర్ 28జాతీయ విద్యా విధానం 2020 ప్రధాన అమలు విధానాలలో ఒకటైన ద్వంద్వ ప్రధాన హోలిస్టిక్ బ్యాచిలర్స్ డిగ్రీని విద్యా మంత్రిత్వ శాఖ నోటిఫై చేసింది. రెండు డిగ్రీ కోర్సులను కలుపుకొని నాలుగు సంవత్సరాల కాలంలో అందించేలా ఈ డిగ్రీ కోర్సును విద్యాశాఖ తయారు చేసింది. ఈ ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ను (ఐటీఈపీ) నోటిఫై చేసింది. బీఏ, బీఈడీ/ బీఎస్‌సీ, బీఈడీ మరియు బీకామ్, బీఈడీ వంటి వివిధ ఐటీఈపీ కార్యక్రమాలను నోటిఫై చేసింది. ఎన్ఈపీ,2020 ప్రకారం 2030 సంవత్సరం నుండి ఉపాధ్యాయుల ఎంపికలు కేవం ఎఇఇ ద్వారా మాత్రమే ఉంటాయి. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 50 వివిధ రకాల సంస్థలలో ఇది మొదట ప్రయోగాత్మకంగా అందించబడుతోంది. విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్‌సీటీఈ) ఈ కోర్సు యొక్క పాఠ్యాంశాలను రూపొందించింది, ఇది విద్యార్థి-ఉపాధ్యాయుడు విద్యలో డిగ్రీని పొందేందుకు అలాగే చరిత్ర, గణితం, సైన్స్ , కళలు, ఆర్థిక శాస్త్రం లేదా వాణిజ్యం. వంటి ప్రత్యేక విభాగాలను పొందేలా రూపొందించిన కోర్సు. ఐటీఈపీ విధానం అత్యాధునిక బోధనా శాస్త్రాన్ని అందించడమే కాకుండా, బాల్య సంరక్షణ మరియు విద్య (ఈసీసీఈ), ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యాశాస్త్రం (ఎఫ్ఎల్ఎన్), సమగ్ర విద్య, భారతదేశం మరియు దాని విలువలు/ నైతికత/ కళలే/సంప్రదాయాలు ఇతరాలపై అవగాహనను కల్పిస్తుంది. బోధనను వృత్తిగా ఎంచుకునే విద్యార్థులందరికీ సెకండరీ తర్వాత ఐటీఈపీ సంవత్సరం అందుబాటులో ఉంటుంది. ఈ ఇంటిగ్రేటెడ్ కోర్సు విద్యార్థులకు ప్రయోజనం చేకూరుస్తుంది. ఎందుకంటే డిగ్రీ పూర్తి చేసిన వారు ప్రస్తుత బీఈడీ చేయాలంటే ఐదు సంవత్సరాల కాలం పడుతోంది. ఐడీఈపీని నాలుగు సంవత్సరాలలో పూర్తి చేయడం ద్వారా ఒక సంవత్సర కాలం ఆదా అవుతుంది. 2022-23 అకడమిక్ సెషన్ నుండి నాలుగు సంవత్సరాల ఐటీఈపీ ప్రారంభం అవుతుంది. నేషనల్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఎన్‌సీఈడీ) ద్వారా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) దీనికి సంబంధించిన తగు అడ్మిషన్‌ను నిర్వహిస్తుంది. ఈ కోర్సును మల్టీడిసిప్లినరీ సంస్థలు అందిస్తాయి. పాఠశాల ఉపాధ్యాయులకు కనీస డిగ్రీ అర్హతగా మారుతుంది. జాతీయ విద్యా విధానం 2020 యొక్క ప్రధాన ఆదేశాలలో ఒకదానిని నెరవేర్చడంలో నాలుగు సంవత్సరాల ఐటీఈపీ ఒక మైలురాయి లాంటిది. మొత్తం ఉపాధ్యాయ విద్యా రంగం పునరుద్ధరణకు ఈ కోర్సు గణనీయంగా దోహదపడుతుంది. భారతీయ విలువలు మరియు సంప్రదాయాలపై ఆధారపడిన బహుళ-క్రమశిక్షణా వాతావరణం ద్వారా ఈ కోర్సు నుండి ఉత్తీర్ణత సాధించే భావి ఉపాధ్యాయులు 21వ శతాబ్దపు అవసరాలను, ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతారు మరియు అందువల్ల నూతన భారతదేశ భవిష్యత్తును రూపొందించడంలో చాలా వరకు సహాయపడుతారు.

నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ స్కూల్.. పర్మిషన్ లేకుండా పాఠ్యపుస్తకాల విక్రయాలు

ములుగు, అక్టోబర్ 28:ప్రభుత్వ అనుమతి తీసుకోకుండానే మల్లంపల్లిలోని భవానీ హై స్కూల్ యాజమాన్యం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్నారని ఎబివిపి జిల్లా కన్వీనర్ గాజు అజయ్ కుమార్ అన్నారు. గురువారం ములుగు మండలంలోని మల్లంపల్లి భవానీ హై స్కూల్ లో పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు ఎబివిపి నాయకులు పాఠశాలకు చేరుకొని విద్యార్థులతో మాట్లాడారు. ఈ విషయంపై యాజమాన్యం మాట్లాడుతూ.. పాఠశాలలో పుస్తకాలు విక్రయించడం వాస్తవమేనని, మా పాఠశాల మా ఇష్టం మీరెవరు అడగడానికి అంటూ తమపై దురుసుగా ప్రవర్తించినట్టు ఎబివిపి విద్యార్థి నాయకులు ఆరోపించారు.

ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి తమ ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని వారు అన్నారు. పాఠశాలలో పాఠ్య పుస్తకాలు విక్రయించరాదనే నిబంధనలు ఉన్నప్పటికీ పాఠ శాల యాజమాన్యం మాత్రం అవేమీ పట్టనట్లు వ్యవహరిస్తోందని అన్నారు. అక్రమంగా పాఠశాలలో పుస్తకాలు అమ్ముతూ విద్యార్థుల తల్లి దండ్రుల నుండి అధిక ఫీజులను వసూలు చేస్తున్నారని అన్నారు. అలాగే పాఠశాలకు వచ్చే విద్యార్థులను స్కూల్ వ్యాన్ ద్వారా కాకుండా ప్రైవేట్ వాహనం (జీబు) ద్వారా తీసుకస్తు పర్మిట్ కంటే ఎక్కువ మందిని తీసుకెలుతున్నారని, మరికొంత మంది విద్యార్థులను జీబుకు వెనుకాల నిల్చోబెట్టి తీసుకాస్తున్నారని అన్నారు.

విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నా భవానీ స్కూల్ పై ఉన్నత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని ఎడల ఎబివిపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ గాజు అజయ్, ములుగు నగర కార్యదర్శి, వంశీ, జిల్లా బటట కన్వీనర్ రాము, కార్యకర్తలు గణేష్, సన్నీ, విక్కీ, ప్రవణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ, తెలంగాణను మళ్లీ కలిపేయాలి : ఏపీ మంత్రి పేర్ని నాని

హైదరాబాద్ , అక్టోబర్ 28:ఉమ్మడి రాష్ట్రంలో దశాబ్దాల పాటు పెత్తనం కొనసాగించిన ఆంధ్రా నేతలకు ఇంకా తెలంగాణను దోచుకోవాలనే యావ చావలేదు. గతంలో నీళ్లు, నిధులు, ఉద్యోగాలను కొల్లగొట్టి.. అన్నిరంగాలను నిర్వీర్యం చేసిన నేతలు.. మరోసారి తమ నైజాన్ని చూపుతున్నారు. అందినకాడికి దోచుకునేందుకు గోతికాడి నక్కల్లా కాచుకు కూర్చున్నారు.

ఇటీవల జరిగిన టీఆర్ఎస్ ప్లీనరీలో సీఎం కేసీఆర్ దళితబంధు కార్యక్రమం అమలు తర్వాత.. టీఆ

వైదిక ధర్మ పరిరక్షణకు కృషి : మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

హైదరాబాద్ , అక్టోబర్ 28:వైదిక ధర్మాన్ని పరిరక్షించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తుందని దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్ట్ ఆధ్వర్యంలో.. వనస్థలిపురం సచివాలయం కాలనీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో తెలంగాణ వేద విద్వన్మహా సభలను మంత్రి గురువారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ..గొప్ప భక్తుడు, ధార్మిక సేవా తత్పరుడైన సీఎం కేసీఆర్ సారధ్యంలో యాదాద్రి పుణ్యక్షేత్రాన్ని దేదీప్యమానంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రాచీన దేవాలయాలను పునరుద్ధరిస్తున్నామని తెలిపారు. వేద పండితులకు తెలంగాణ ప్రభుత్వం సముచిత ప్రాధాన్యతను ఇస్తుందని పేర్కొన్నారు.

దేవాలయంలో పనిచేస్తున్న అర్చకులు, సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇస్తున్న ఘనత తెలంగాణ సర్కార్‌దే అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాచీన దేవాలయాల అర్చకులకు ధూప, దీప నైవేద్య పథకం కింద గౌరవ వేతనాలు అందిస్తున్నట్టు తెలిపారు. ధార్మిక, ధర్మ పరిరక్షణ కార్యక్రమాలకు దేవాదాయ శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తున్నామన్నారు.బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ద్వారా వేద పండితులకు భృతి, వేద పాఠాశాలలకు గ్రాంట్, వేద విద్యార్థులకు పారితోషికాలు అందిస్తున్నామని తెలిపారు. వేద పరిరక్షణ, వేద ధర్మాన్ని పునరుజ్జీవింప చేయడంలో శ్రీ జనార్దనానంద సంస్కృతి ట్రస్ట్ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు.

కార్యక్రమంలో ట్రస్ట్ ప్రముఖులు సాయినాథ శర్మ, బ్రహ్మానంద శర్మ, జగన్నాథం, వేంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ లక్ష్మయ్య, దేవాదాయ శాఖ మాజీ కమిషనర్ ముక్తేశ్వర్ రావుతో పాటు డా. సురపాణి, కుప్ప వాసుదేవ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

ఇండో-పసిఫిక్ రీజినల్ డైలాగ్ 2021ని ఉద్దేశించి కీలక ప్రసంగం చేసిన రక్షణ మంత్రి శ్రీ రాజనాథ్ సింగ్

న్యూఢిల్లీ, అక్టోబర్ 281982 సముద్రాల చట్టంపై యుఎన్ సదస్సు ఆదేశాలకు మద్దతిస్తూనే, తన సముద్ర ప్రాంత ప్రయోజనాలను పరిరక్షించడానికి భారత్ కృత నిశ్చయంతో ఉంది వస్తువుల రవాణాకు, ఆలోచనల మార్పిడికి, ఆవిష్కరణలను ఉత్ప్రేరకపర చడానికి, ప్రపంచాన్ని చేరువ చేయడానికి సముద్రాలు ముఖ్యమైనవిశ్రేయస్సుకు స్థిరమైన మార్గం కోసం ఇండో-పసిఫిక్ సముద్ర సామర్థ్యాన్ని సమర్థవంతంగా మరియు సహకారంతో ఉపయోగించుకోవడం అవసరం ఉగ్రవాదం, పైరసీ, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వాతావరణ మార్పు వంటి సవాళ్లకు సహకార ప్రతిస్పందన అవసరం

1982లో యుఎన్ కన్వెన్షన్ ఆన్ ది లా ఆఫ్ సీస్ (యుఎన్సిఎల్ఓసి) ప్రకారం, నియమాల ఆధారిత సముద్ర వ్యవస్థల నిర్వహణకు మద్దతిస్తూనే, భారతదేశం తన సముద్ర ప్రయోజనాలను పరిరక్షించడానికి కృతనిశ్చయంతో ఉందని రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఇండో-పసిఫిక్ రీజినల్ డైలాగ్ (ఐపిఆర్డి) 2021లో కేంద్ర మంత్రి ప్రధాన ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 27-29, 2021 వరకు వర్చ్యువల్ గా నిర్వహిస్తున్నారు. "సముద్రాల చట్టంపై యుఎన్ కన్వెన్షన్ (యుఎన్సిఎల్ఓసి)లో పేర్కొన్న అన్ని దేశాల హక్కులను గౌరవించడానికి భారతదేశం కట్టుబడి ఉంది. యుఎన్సిఎల్ఓసి, 1982 ప్రకారం నిర్దేశించిన నియమ-ఆధారిత సముద్ర వ్యవస్థల నిర్వహణకు మద్దతు ఇస్తూనే, మా ప్రాదేశిక జలాలు మరియు ప్రత్యేక ఆర్థిక మండలికి సంబంధించి మా దేశ చట్టబద్ధమైన హక్కులు, ప్రయోజనాలను పరిరక్షించడానికి మేము పూర్తిగా నిశ్చయించుకున్నాము," అని ఆయన చెప్పారు.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇండో-పసిఫిక్ ఒక సహజ ప్రాంతంగా వర్ణించడాన్ని ప్రస్తావిస్తూ, వస్తువుల రవాణా, ఆలోచనల మార్పిడి, ఆవిష్కరణలు మరియు ఉత్ప్రేరకాలను సులభతరం చేయడానికి సముద్రాలు ఒక ముఖ్యమైన కమ్యూనికేషన్ అనుసంధానం అని అన్నారు. ప్రపంచాన్ని మరింత దగ్గరగా తీసుకురావడానికి దోహదం చేస్తుంది. "ఇండో-పసిఫిక్ వైవిధ్యంతో వర్గీకరించబడినప్పటికీ, అనేక సంస్కృతులు, జాతులు, ఆర్థిక నమూనాలు, పాలనా వ్యవస్థలు మరియు వైవిధ్యమైన ఆకాంక్షలతో గుర్తించబడినప్పటికీ, మహాసముద్రాలు ఒక ఉమ్మడి బంధంగా ఉన్నాయి" అని ఆయన చెప్పారు. శ్రేయస్సు కోసం స్థిరమైన మార్గాన్ని కొనసాగించడానికి ఈ ప్రాంత సముద్ర సామర్థ్యాన్ని సమర్థవంతమైన, సహకార వినియోగం అవసరాన్ని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ నొక్కి చెప్పారు.

సముద్రాలు మానవాళికి జీవనోపాధి మరియు అభివృద్ధికి విస్తారమైన అవకాశాలను అందిస్తుండగా, అవి ఉగ్రవాదం, పైరసీ, డ్రగ్స్ అక్రమ రవాణా మరియు వాతావరణ మార్పు వంటి సవాళ్లను విసురుతున్నాయని రక్షణ మంత్రి సూచించారు. ఈ సవాళ్లకు సహకార ప్రతిస్పందన కోసం పిలుపునిచ్చారు, ఇది గణనీయమైన ట్రాన్స్-నేషనల్ చిక్కులను కలిగి ఉందని అన్నారు. .

ఐపిఆర్డి 2021 విస్తృత ఇతివృత్తంపై తన అభిప్రాయాలను పంచుకుంటూ, '21వ శతాబ్దపు సముద్రతీర వ్యూహంలో పరిణామం: ఆవశ్యకాలు, సవాళ్లు, ముందున్న మార్గం' అని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అన్నారు, మొదటిసారిగా 2018లో నిర్వహించిన ఐపిఆర్డి అనేది భారత నావికాదళం అత్యున్నత అంతర్జాతీయ వార్షిక సమావేశం. నేషనల్ మారిటైమ్ ఫౌండేషన్ ఈ వార్షిక ఈవెంట్ ప్రతి ఎడిషన్‌కు నేవీ నాలెడ్జ్ పార్టనర్ మరియు చీఫ్ ఆర్గనైజర్. ఇండో-పసిఫిక్‌లో తలెత్తే అవకాశాలు మరియు సవాళ్లు రెండింటినీ సమీక్షించడం ఎడిషన్ లక్ష్యం.నావికాదళ చీఫ్ అడ్మిరల్ కరంబీర్ సింగ్, నావికాదళ మాజీ చీఫ్, నేషనల్ మారిటైమ్ ఫౌండేషన్ చైర్మన్ అడ్మిరల్ సునీల్ లంబా (రిటైర్డ్), వివిధ దేశాల నిపుణులు, విధాన రూపకర్తలు ప్రారంభ సెషన్‌లో వర్చ్యువల్ గా హాజరయ్యారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

-ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ బాబు

రాజన్న సిరిసిల్ల,అక్టోబర్ 28నేటినిజం (ప్రతినిధి): రైతుల కోసం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వేములవాడ ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్ బాబుఅన్నారు .గురువారం వ్యవసాయ వేములవాడ మార్కెట్ కమిటీలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం హనుమాండ్ల ఆధ్వర్యంలో వేములవాడ శాసనసభ్యులు రమేష్ బాబు ప్రారంభించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన పంటను చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని పేర్కొన్నారు. రైతుల శ్రేయస్సు కొరకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన రైతు పక్షపాతి సీఎం కేసీఆర్ అని కొనియాడారు. దేశంలోని రైతులందరూ తెలంగాణ చూసే దిశకు మన రాష్ట్రాన్ని మార్చిన ఘనత మన కేసీఆర్ ది అని తెలిపారు. వేములవాడ నియోజక వర్గంలో 277 మంది రైతులు అనివార్య కారణాల వలన మరణించగా 13 కోట్ల 85 లక్షల రూపాయలను మరించిన వారి కుటుంబాలకు అందజేసిన గొప్ప ఘనత మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిది అని తెలియజేశారు జెడ్పి చైర్ న్యా ల కొండ అరుణ రాఘవరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. మన నియోజకవర్గంలో శాసన సభ్యులు చెన్నమనేని రమేష్ బాబు చొరవతో అత్యధికంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి, రైతులకు సహాయ పడుతున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ చైర్మన్ రామతీర్థం మాధవి రాజు,వైస్ చైర్మన్ మధు రాజేందర్ ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి , వేములవాడ రూరల్ జెడ్పిటీసి ఏశ వాణి , డీసీఎస్ఓ జితేందర్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉరిడి ప్రవీణ్, రవి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వీర్ మహమ్మద్,రెడ్డి వేణి పావని పర్శరాములు , అంజన్ కుమార్ కౌన్సిలర్లు, యాచమనేని శ్రీనివాస్ రావు ,టీఆర్ఎస్ పార్టీ పట్టణ, రూరల్ అధ్యక్షులు పుల్కం రాజు, గోస్కుల రవి ,టీఆర్ఎస్ నాయకులు, మార్కెట్ కమిటీ అధికారులు పాల్గొన్నారు.

గంజాయి అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు

-జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే
-గంజాయి అక్రమ రవాణా చేసే వారి పై పిడియాక్ట్ నమోదు
-తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన పట్ల నిఘా ఉంచాలి

రాజన్న సిరిసిల్ల,అక్టోబర్ 28నేటినిజం (ప్రతినిధి): జిల్లాలో గంజాయి రవాణా, విక్రయాలు మరియు వాటిని సప్లై చేసే వ్యక్తుల పై, గంజాయి సాగు చేసే వారిపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని,గంజాయి అక్రమ రవాణా చేసే వారిపై పిడి యాక్ట్ నమోదు చేయాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే జిల్లా పోలీస్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో గంజాయి నియంత్రణ తాత్కాలికంగా కాకుండా శాశ్వతంగా నియంత్రించే మార్గాలపై అధికారులు సిబ్బంది దృష్టి పెట్టాలని,జిల్లాలో గంజాయి కట్టడకి పోలీస్ అధికారులు తీసుకుంటున్న ప్లాన్ ఆఫ్ యాక్షన్ పైన గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా అధికారులతో సమీక్షనిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గంజాయిని నిర్మూలించడమే ద్యేయంగా ప్రతిష్ఠాత్మక నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని అందుకు అనుగుణంగా జిల్లా పోలీసు అధికారులు అందరూ గంజాయి అక్రమ రవాణాను నిరోధించి నేరస్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గంజాయిని అక్రమంగా రవాణా చేసే వ్యక్తులపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని సూచించారు..గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలను నియంత్రణలో పూర్తిస్థాయిలో నమూలంగా నియంత్రించాలని తెలిపారు... మారుమూల ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు మిర్చి, పత్తి సాగు తో పాటు గంజాయిని సాగు చేసే అవకాశం ఎక్కువగా ఉన్నందున వాటిపై నా ఎక్కువగా ఫోకస్ చేయాలని సూచించారు.గంజాయి సేవించేవారు ప్రత్యేకంగా వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేసుకుంటున్నారని వారి యొక్క కదలికలపై నిఘా పెట్టాలన్నారు. జిల్లాలో గంజాయి సేవించే వారి యొక్క డేటా ను కలెక్ట్ చేసి వారి యొక్క తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించాలని మరల అదే విధంగా చేస్తే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్ల పరిధిలో గతంలో గంజాయి మరియు గుట్కా రవాణాకు పాల్పడిన వ్యక్తుల సమాచారంతో పాటు గంజాయి సాగు చేసిన వ్యక్తుల సమాచారాన్ని సేకరించడంతో పాటు వారి ప్రస్తుత స్థితిగతులపై ఆరాతీయడంతో పాటు, గంజాయి వినియోగించే వారి సమాచారాన్ని కూడా అధికారులు సేకరించాల్సి వుంటుందని. గంజాయి రవాణాకు పాల్పడేవారి సమాచారాన్ని తెలుసుకోనేందుకుగాను పటిష్టమైన ఇన్ఫార్మర్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారూ.గంజాయి నియంత్రణలో ప్రతిభ కనబరిన అధికారులు, సిబ్బందికి రాష్ట్ర స్థాయిలో రివార్డు తగిన పారితోషకం మరియు మంచి గుర్తింపు లభిస్తుందని మరియు ప్రమోషన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు.అదే విధంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని కాలేజీలపై దృష్టి సారించాలని, గంజాయి అమ్మకాలు, వినియోగం వలన జరిగే పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు..గంజాయి మరే ఇతర మత్తు పదార్థాలు అమ్ముతున్నట్లు రవాణా చేస్తున్నట్లు సమాచారం ఉంటే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని మరియు వారికి నగదు పురస్కారంఅందజేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు..ఈ సమావేశంలో డిఎస్పీలు చంద్రశేఖర్ చంద్రకాంత్, ,రవికుమార్ ,సి.ఐ లు అనిలకుమార్,ఉపేందర్,మోగిలి,వెంకటేష్,సర్వర్, ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ను సందర్శించిన పూణేకు చెందిన భారత ఆర్మీ అధికారులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 28జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (ఊఎఐ), హైదరాబాద్‌లో శ్రీ సి.చ్. వెంకటేశ్వరరావు, డి. డైరెక్టర్ జనరల్ మరియు హెడ్ మిషన్-ఎ, ఊఎఐ, హైదరాబాద్, 28 అక్టోబర్ 2021న 91 ఇండియన్ ఆర్మీ మరియు 3 శ్రీలంక ఆర్మీకి లెక్చర్ కమ్ డెమో / ఇంటరాక్టివ్ సెషన్‌లను నిర్వహించారు. పూణేలోని మిలిటరీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఓఎఐఎం) నుండి డిఫెన్స్ సర్వీసెస్ టెక్నికల్ స్టాఫ్ కోర్స్ (ఆూఆఅ - ఆర్మీ) కింద తమ ఇండస్ట్రియల్ అండ్ డెమాన్‌స్ట్రేషన్ టూర్ (ఎఆు)లో భాగంగా ఈ బృందం ఊఎఐ, హైదరాబాద్‌ని సందర్శించింది. జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (ఉమా) మరియు రిమోట్ సెన్సింగ్ (ఖీ) యొక్క ప్రత్యేక సూచనలతో ఊఎఐ యొక్క సామర్థ్య నిర్మాణ కార్యకలాపాలపై ఆర్మీ అధికారులకు అంతర్దృష్టిని అందించడానికి ఈ కార్యక్రమం రూపొందించబడింది. ఉమా ఉ ఖీ యొక్క అనువర్తనాలు వ్యూహాత్మక ఉపయోగం కోసం విస్తృతంగా ఉపయోగించబడతాయి;

మౌలిక సదుపాయాల అభివృద్ధి, నవీకరణ మరియు నిర్వహణ; ఆస్తి నిర్వహణ, విపత్తు నిర్వహణ మరియు అనుకరణ అధ్యయనాలు. ఊఎఐ క్యాంపస్‌లో ఓఎఐఎం, పూణేలోని ఫ్యాకల్టీ హెడ్ కల్నల్ ఐ. గోసైన్ నేతృత్వంలోని ఆర్మీ అధికారులను స్వాగతించడంతో కార్యక్రమం ప్రారంభమైంది మరియు శ్రీ అష్ట వెంకటేశ్వరరావు, డి. డైరెక్టర్ జనరల్ మరియు హెడ్ మిషన్-ఎ, ఊఎఐ, హైదరాబాద్ ద్వారా ఊఎ / ఉ ఎఐ కార్యకలాపాలపై క్లుప్త ప్రదర్శనతో కొనసాగింది.. తదనంతరం శ్రీ అమృత్ చంద్ర పాత్ర, సీనియర్ జియాలజిస్ట్ మరియు శ్రీమతి అన్నీ డాలియా .ఔ, సీనియర్ జియాలజిస్ట్ అఉఓ, ఊఎఐ టెక్నికల్ లెక్చర్ సెషన్ మరియు జియో-సైన్సెస్‌లో ఉమా అప్లికేషన్లు మరియు రక్షణ ప్రయోజనం కోసం దాని విస్తృత వినియోగంపై ప్రదర్శనను ప్రారంభించారు. ఇంకా, డాక్టర్ నిషా రాణి, సూపరింటెండింగ్ జియాలజిస్ట్, ఖఉఖీూ, ఊఎఐ జియో-సైన్సెస్‌లో రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్‌లు మరియు డిఫెన్స్‌లో దాని విస్తృత అనువర్తనాలపై ఉపన్యాసం అందించారు.

లెక్చర్ సెషన్‌ల తర్వాత ఉమా మరియు రిమోట్ సెన్సింగ్‌పై ఊఎఐ సీనియర్ జియాలజిస్ట్ శ్రీ అనూప్ ఎ.ఓ. ద్వారా ప్రదర్శన జరిగింది. ఇంకా, డాక్టర్ శ్రీకాంత్‌తో కూడిన ఊఎఐ బృందం. ఆ, డాక్టర్ అరిజిత్ బారిక్, శ్రీ. మధుదాన్ ఆఉ, శ్రీ. మల్లేష్ గంజి (సీనియర్ జియాలజిస్ట్), శ్రీ ఎం. లక్ష్మణ (సీనియర్ జియోఫిజిసిస్ట్) మరియు ఫీల్డ్ జియాలజీ, పెట్రోలజీ, జియోఫిజిక్స్ మరియు డ్రిల్లింగ్‌పై కె. రామర్ (నిర్వాహకుడు. ఇంజినీర్) ప్రదర్శన ఇచ్చారు. ఆర్మీ అధికారులు ఎ యొక్క మ్యూజియం మరియు రాక్ గ్యాలరీని కూడా సందర్శించారు. ఈ బృందం ఊఎఐ ఫ్యాకల్టీతో సంభాషించింది మరియు జియో-సైన్సెస్ రంగంలో ఊఎఐ చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించింది. వారి ఫీడ్‌బ్యాక్‌లో, ఆూఆ సైనిక అధికారులు తమ ప్రశంసలను, సంతృప్తిని వ్యక్తం చేశారు మరియు భవిష్యత్తులో వారి పనికి సంబంధించిన అప్లికేషన్‌లలో ఈ సాంకేతిక సెషన్‌ల ఉపయోగాన్ని సూచించారు. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లోని ఊఎఐ డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రోగ్రామింగ్) డాక్టర్ బిభాస్ సేన్ సమన్వయం చేశారు.

నేడు దక్షిణ ప్రాంత పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రుల సదస్సులో ప్రసంగించనున్న కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై

న్యూఢిల్లీ, అక్టోబర్ 28కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ 2021 అక్టోబర్, 28, 29 తేదీల్లో కర్ణాటకలోని బెంగళూరు లో దక్షిణ ప్రాంత పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రుల సదస్సు ను నిర్వహిస్తోంది. ఈ సదస్సు నుద్దేశించి, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, డి.ఓ.ఎన్.ఈ.ఆర్. శాఖల మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ బసవరాజ్ బొమ్మై, 2021 అక్టోబర్, 28వ తేదీన ప్రసంగిస్తారు. ఈ సదస్సులో - భారత ప్రభుత్వ పర్యాటక శాఖ సహాయ మంత్రులు, వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన సీనియర్ అధికారులతో పాటు, వివిధ ప్రసార మాధ్యమాలు, పరిశ్రమలకు చెందిన భాగస్వాములు పాల్గొనే అవకాశం ఉందని భావిస్తున్నారు.

దక్షిణ ప్రాంతం లోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు విభిన్న పర్యాటక ఆకర్షణలను కలిగి ఉన్నాయి. అదేవిధంగా, ప్రతి రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతం తమ తమ స్వీయ ప్రత్యేక లక్షణాలను కలిగి ఉన్నాయి. ఈ ప్రాంతంలో మొత్తం పర్యాటక అభివృద్ధిని సులభతరం చేయడం కోసం మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రోత్సాహం, ప్రచారం, నైపుణ్యాభివృద్ధి వంటి విభిన్న అంశాలపై, కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ నిరంతరం కృషి చేస్తోంది.

రెండు రోజుల పాటు నిర్వహించే ఈ సదస్సులో భాగంగా, పర్యాటక మంత్రిత్వ శాఖ; నౌకా రవాణా మంత్రిత్వ శాఖ; రైల్వే మంత్రిత్వ శాఖ; పర్యావరణం, అడవులు, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, భారత పురావస్తు సర్వే సంస్థ; ఎన్.ఈ.జి.డి.; నీతీ ఆయోగ్ తో సహా వివిధ మంత్రిత్వ శాఖలు, ఈ ప్రాంత అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, కార్యక్రమాల గురించి వివరంగా తెలియజేయనున్నాయి.

ఈ రెండు రోజుల్లో నిర్వహించే వివిధ సదస్సుల్లో, ఈ ప్రాంతానికి చెందిన రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు కూడా, తమ తమ రాష్ట్రాల్లో పర్యాటక రంగ స్థితిగతులతో పాటు పర్యాటక రంగ అభివృద్ధికి వారు చేపడుతున్న తాజా కార్యక్రమాల గురించి వివరిస్తాయి. ఈ సదస్సుల్లో భాగంగా, దక్షిణ ప్రాంతంలో వారసత్వం, సాంస్కృతిక పర్యాటకానికి సంబంధించి చేపట్టిన కార్యక్రమాలతో పాటు, రైలు పర్యాటకం, నైపుణ్యాభివృద్ధి, నౌకాయాన పర్యాటకం వంటి అంశాలపై చర్చలు జరుగుతాయి.

దక్షిణ ప్రాంత రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో సహా భారతదేశాన్ని సంపూర్ణ గమ్యస్థానంగా, కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, డిజిటల్, ప్రింట్ మరియు సామాజిక మాధ్యమాలకు చెందిన వివిధ వేదికల ద్వారా, ప్రచారం చేస్తోంది. "దేఖో-అప్నా-దేశ్" ప్రచార కార్యక్రమం కింద, కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, 2020 ఏప్రిల్ నుండి, దక్షిణ ప్రాంతంలోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన వెబినార్ లతో సహా వివిధ పర్యాటక కార్యక్రమాలపై వెబినార్ లు నిర్వహిస్తోంది. ఈ ప్రాంతంలోని వివిధ గమ్యస్థానాలతో పాటు అనేకమంది ప్రత్యేకంగా కోరుకునే ప్రదేశాలకు కూడా వాయు, రైలు, రహదారి మార్గాల ద్వారా అద్భుతమైన సౌకర్యాలు ఉన్నాయి.

దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లలో సాధించవలసిన లక్ష్యాల గురించి అవగాహన కల్పించడం కోసం తగినంత ప్రచారం, మార్కెటింగ్ చేసి, పర్యాటకులకు ప్రపంచ స్థాయి సేవలను అందించడానికి సుశిక్షితులైన, వృత్తిపరమైన పర్యాటక సౌకర్యాలను కలుగజేసే సహాయకుల బృందాన్ని అందుబాటులోకి తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇందుకోసం, కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ పర్యాటక రంగంలో నైపుణ్యాభివృద్ధి సమస్యపై దృష్టి సారించింది.

గత కొన్ని నెలలుగా దేశీయ పర్యాటకం తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. అయితే, అంతర్జాతీయ పర్యాటకుల కోసం సరిహద్దులు త్వరలో తెరుచుకోనున్న నేపథ్యంలో, పర్యాటకుల విశ్వాసం, నమ్మకాన్ని పెంపొందించడం చాలా ముఖ్యం. ఈ సందర్భంగా, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ, కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ ఇప్పటికే కోవిడ్-19 భద్రతా, పరిశుభ్రతల కోసం పాటించాల్సిన నియమ, నిబంధనలను తెలియజేశాయి. కోవిడ్-19 భద్రతా, పరిశుభ్రత మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించేలా చూసుకోవడంతో పాటు, ఉద్యోగుల, వినియోగదారుల భద్రత, ఆరోగ్యాలను నిర్ధారించడానికి, కేంద్ర మంత్రిత్వ శాఖ, ఆతిథ్య రంగంలో అంచనా, అవగాహన, శిక్షణ కోసం ఒక వ్యవస్థ (ఎస్.ఏ.ఏ.టి.హెచ్.ఐ. - సాథీ) ని ఏర్పాటు చేసింది. సురక్షితంగా తమ కార్యకలాపాలను కొనసాగించడానికి అనువైన సంసిద్ధతను హోటళ్ళకు కల్పించడంతో పాటు, అతిథుల విశ్వాసాన్ని పునరుద్ధరించి, బాధ్యతాయుతమైన హోటల్ గా ఆ హోటళ్ళ ప్రతిష్ఠను, గౌరవాన్నీ మెరుగుపరచడమే లక్ష్యం గా సాథీ ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రోజు వరకు, సాథీ కింద సౌకర్యాలు కల్పించడానికి, 10,000 కంటే ఎక్కువ వసతి యూనిట్లు నమోదయ్యాయి. అవసరమైన నియమ, నిబంధనలు, మార్గదర్శకాలు పాటించి, అనుసరిస్తూ, సాథీ పోర్టల్ లో తమ పేరు నమోదు చేసుకోవడానికి, దక్షిణ ప్రాంతంలోని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన హోటల్ యూనిట్లు మంచి స్పందనను కనబరిచాయి.

కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, స్వదేశ్ దర్శన్ (ఎస్.డి) మరియు ప్రసాద్ (తీర్థయాత్ర పునరుజ్జీవనం, ఆధ్యాత్మిక, వారసత్వ అభివృద్ధి ప్రచార జాతీయ మిషన్) వంటి తన మౌలిక సదుపాయాల అభివృద్ధి పథకాల కింద దేశవ్యాప్తంగా పర్యాటక ప్రదేశాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధిని చేపట్టింది. స్వదేశ్ దర్శన్ పథకం లో భాగంగా భారతదేశవ్యాప్తంగా 76 ప్రాజెక్టులు మంజూరయ్యాయి. వీటిలో దక్షిణ ప్రాంత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన ప్రాజెక్టులు కూడా ఉన్నాయి.

నెక్ట్స్ డిజిటల్, తమ నెట్‌వర్క్‌ను 40 నూతన నెక్ట్స్ హబ్‌లతో దేశవ్యాప్తంగా విస్తరణ

హైదరాబాద్ , అక్టోబర్ 28: గ్లోబల్ హిందుజా గ్రూప్ కు చెందిన మీడియా విభాగం మరియు డిజిటల్ కేబుల్, (హెడెండ్ ఇన్ ద స్కై) , బ్రాడ్‌బ్యాండ్, కంటెంట్ మరియు టెలిషాపింగ్ అందిస్తున్న భారతదేశపు ప్రీమియర్ ఇంటిగ్రేటెడ్ డిజిటల్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ (ఎన్‌డీఎల్) నేడు భారతదేశ వ్యాప్తంగా 40జెచీఊఱజఱ ను ప్రారంభించడంతో పాటుగా తమ లాస్ట్‌మైల్ ఓనర్స్ (ఎల్ఎంఓలు) కోసం విలువ ఆధారిత యాప్‌ను సైతం విడుదల చేసింది. రాంచీలో ప్రయోగాత్మకంగా కార్యకలాపాలు ప్రారంభించిన తరువాత ఈ నెక్ట్స్‌హబ్ ను హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఎలక్ట్రానికల్‌గా ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, గుజరాత్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక సహా 13 రాష్ట్రాలలో ప్రారంభించింది. ఎన్‌డీఎల్ యాజమాన్య నిర్వహణలోని ప్రతి నెక్ట్స్‌హబ్ అడ్వాన్స్‌డ్ డిజిటల్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ను సైతం కలిగి ఉంటుంది. శాటిలైట్ ద్వారా అందుకున్న 650కు పైగా డిజిటల్ టీవీ సేవలను ఎల్ఎంఓలకు మరియు వారి వినియోగదారులకు పంపిణీ చేస్తుంది. ఈ ఔచీఊఱజఱ ప్లగ్ అండ్ ప్లే మోడల్‌తో ఎల్ఎంఓలు హెడ్‌ఎండ్ మరియు